


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 07-11-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 54 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## విద్యార్థులను ఉత్సాహపరిచేందుకే
# ప్రతిభా పురస్కారాలు

ప్రముఖ కంపెనీల్లో భారతీయులే సీఈవోలు

తెలుగువారు ప్రతిభకు మారుపేరు

ఏపీ సీఎం చంద్రబాబు

ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు శంకుస్థాపన



రాజమహేంద్రవరం: ఉభయగోదావరి జిల్లాలు రాష్ట్రానికే తలమానికమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయంలో నిర్మించ తలపెట్టిన ఎన్టీఆర్ కన్వెన్షన్ తరువాయి 2లో

## ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే
# ప్రజాసంకల్ప యాత్ర

- 2019లో అధికారం మాదే
- బాబు పాలనలో రైతులకు గడ్డుకాలం
- మాఫీ పేరుతో యువత, మహిళలకు మోసం
- వైకాపా అధినేత వైఎస్ జగన్



ఇడుపులపాయ: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. సోమవారం కడప జిల్లా ఇడుపులపాయ నుంచి ప్రజా సంకల్ప యాత్రను ఆయన ప్రారంభించారు. అంతకుముందు కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ఆయన నివాళులర్పించారు. జగన్‌కు మద్దతు తెలిపేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, తరువాయి 2లో

# రూ. 400 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి అభివృద్ధి

### రాజ్యసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ టి. సుబ్బరామిరెడ్డి



విశాఖపట్నం: హెూమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి అభివృద్ధికి మరో రూ. 400 కోట్లు మంజూరు కానున్నట్లు రాజ్యసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ టి. సుబ్బరామిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న వంద పడకలకు అదనంగా మరో వంద పడకలు ఏర్పాటుకు ఈ నిధులను వెచ్చించనున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం సాయంత్రం నోవోటెల్ హెూటల్‌లో తరువాయి 2లో

# కరుణానిధితో ప్రధాని భేటీ

- తమిళనాట రాజకీయాలపై చర్చ!
- మీడియా నాలుగో స్తంభం
- ప్రధాని మోదీ



చెన్నై: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు చెన్నైలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు హాజరైన ప్రధాని మోదీ.. గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉన్న డీఎంకే అధినేత కరుణానిధిని కలిశారు. చెన్నైలోని గోపాలపురంలో గల కరుణానిధి నివాసానికి వెళ్లిన మోదీ ఆయన్ని పరామర్శించారు.

గతేడాది నుంచి కరుణానిధి ఆరోగ్యం అంతగా బాగోలేదు. వైద్యుల పర్యవేక్షణలో ఉండటంతో ఎక్కువగా బయటకు రావట్లేదు. చాలా కాలం తర్వాత ఇటీవలే తన పార్టీ కార్యకర్తలను కలిశారు. మోదీ-కరుణానిధి భేటీ మర్యాదపూర్వకంగానే జరిగిందని ఇరు పార్టీల వర్గాలు చెబుతున్నాయి. అయితే ఇటీవల తమిళనాట రాజకీయాలు రసవత్తరంగా మారిన విషయం తెలిసిందే. దీంతో ప్రధాని పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. తరువాయి 2లో

## పాదయాత్ర.. పొర్లుదండాలు పెట్టినా
# ప్రజలు నమ్మరు



శ్రీకాకుళం: వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి పాద్రయాత్రే కాదు.. ఎన్ని పొర్లుదండాలు పెట్టినా ప్రజలు నమ్మరని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో సమస్యలున్న సమయంలో ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు ఎంతోమంది పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. అయితే రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్న సమయంలో ప్రతిపక్ష నేత పాదయాత్ర చేయడమేంటని ప్రశ్నించారు. జగన్ ఎన్ని పాదయాత్రలు చేసినా ఆ పార్టీలే నమ్మరని ఎద్దేవా చేశారు. ఇడుపులపాయలో ప్రారంభమైన పాదయాత్ర ఇచ్ఛాపురంలో ముగిసే తరువాయి 2లో

## అధునాతన సాంకేతిక పురోగామి
# ఎస్‌బిఐ

విశాఖఫట్నం : భారతీయ బ్యాంకింగ్ రంగంలోనే అగ్రగామిగా విరాజిల్లుతున్న ఎస్‌బిఐ గత దశాబ్దకాలంగా సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించిందని, దేశంలోని మిగిలిన బ్యాంక్‌లకు ఆదర్శప్రాయంగా నిలిచిందని ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ రఘురాం శెట్టి అన్నారు. స్థానిక ఎస్‌బిఐ మహారాణిపేటలో అధునాతన ఈ కార్నర్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగరంలోని ఎస్‌బిఐ శాఖల్లో మహారాణిపేటకు ప్రత్యేక స్థానం ఉందని, నాలుగు దశాబ్దాలకు పైబడి ఖాతాదారులకు సేవలందిస్తున్న ఘనత ఈ శాఖ సొంతమని అన్నారు. మహారాణి పేట శాఖ ఇంతగా అభివృద్ధి చెందడానికి ఖాతాదారుల ఎనలేని ప్రోత్సాహమే కారణమని, భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుందనే అశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఎస్‌బిఐ విశాఖపట్నం పరిపాలనా కార్యాలయ డిజిఎం అజయ్ కుమార్ పండిత్ మాట్లాడుతూ మహారాణిపేట శాఖలో తరువాయి 2లో

# మెగాస్టార్ ఇంట్లో చోరీ



హైదరాబాద్: మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో చోరీ జరిగింది. జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి నివాసంలో సోమవారం రెండు లక్షల రూపాయలు మాయమయ్యాయి. చిరు ఇంట్లో పీఏగా పనిచేసే చెన్నయ్య అలియాస్ చిన్నా అనే వ్యక్తి డబ్బుతో ఉడాయించినట్లు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు అందింది. చిరంజీవి వ్యక్తిగత మేనేజర్ గంగాధర్ ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందించారు.

చిరంజీవి మేనేజర్ ఫిర్యాదుతో చెన్నయ్యపై పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

## టేకిట్ ఈజీ




ఇక్కడ పనిచేస్తున్న మేమైతే మాత్రం బిగ్‌బాస్ షో లో ఈజీగా నెగ్గుకొచ్చేస్తాం !!

# 2018 నాటికి పనులు పూర్తి

### మంత్రి అచ్చెన్నాయుడు



కోటబోమ్మాళి : చరిత్రలో ఎరుగుకు పనులు 2018 నాటికి జిల్లాలో పూర్తి చేస్తామని రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సుమారు 90 లక్షల రూపాయలు నిధులతో నిర్మించనున్న తహశీల్దార్ కార్యాలయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలోపు వంశధార పని పూర్తి చేయటం, తరువాయి 2లో



మొదటి పేజీ తరువాయి

# ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే ప్రజాసంకల్పయాత్ర



ఆదేశిస్తున్నారు. చంద్రబాబు పాలనలో రైతులకు గడ్డుకాలం మొదలైంది. నాలుగేళ్లుగా ఒక్క పంటకూ మద్దతు ధర రావడం లేదు. పంటల ధరల స్థిరీకరణకు రూ.5వేల కోట్ల నిధి ఏర్పాటు చేస్తామని ఎన్నికల సందర్భంగా చెప్పిన చంద్రబాబు ఆ హామీని నెరవేర్చలేదు. ఒక్క రైతుకూ రుణమాఫీ పూర్తిగా అందలేదు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావడంతో చంద్రబాబు విఫలమయ్యారు. హోదా వస్తే పరిశ్రమలు రాష్ట్రానికి వెతుక్కుంటూ వస్తాయి. ఆయన ఏ సినిమా చూస్తే అందులోని సెట్టింగులు చూపించి అవే అమరావతి భవనాలని చెబుతుంటారు. ఒకసారి సింగపూర్‌లా, మరోసారి జపాన్‌లా రాజధాని కడతానని అసత్యాలు చెబుతున్నారు. ఇన్నాళ్లలో అమరావతిలో తాత్కాలిక భవనాలు తప్పించి శాశ్వత నిర్మాణానికి ఒక్క ఇటుకైనా వేశారా? అని జగన్ ప్రశ్నించారు.

ప్రభుత్వంపై జగన్ విమర్శలు గుప్పించారు. నన్ను రాజకీయాల నుంచి తప్పించేందుకు కుట్ర జరుగుతున్నా ప్రజల అభిమానాన్ని చూసి ఎప్పటికప్పుడు నిలబడగలుగుతున్నా. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో ఒక్క కుటుంబం కూడా సంతోషంగా లేదు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతోంది. అందుకే ప్రజల కష్టనష్టాలు తెలుసుకునేందుకు మూడువేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టా. పాదయాత్రలో భాగంగా ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు తీసుకుని మేనిఫెస్టో తయారు చేస్తాం. చంద్రబాబులా నాకు మోసం చేయడం రాదు. ప్రజలకు చేయగలిగిన, నెరవేర్చగలిగిన హామీలు మాత్రమే మేనిఫెస్టోలో రూపొందిస్తాం. రాష్ట్రం విడిపోయినప్పుడు రాష్ట్ర అప్పు రూ.96వేల కోట్లుంటే.. ఇప్పుడు రూ.2.05లక్షల కోట్లకు చేరింది. మూడున్నరేళ్లలోనే 1.09వేల కోట్ల మేర అప్పు పెరిగింది అని జగన్ అన్నారు.

రైతులకు అప్పుడు ఇవ్వొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లను



# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే -అనిత



పాయకరావుపేట:- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే ధ్యేయమని పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు.ఎస్ రాయవరం మండలం లోని వేమగిరి,పేటసూదిపురం,గెడ్డ పాలెం గ్రామాల్లో సోమవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 3వందల కోట్లతో ఇప్ప టికే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసామన్నారు. అలాగే వచ్చే ఏడాది కాలంలో అదనపు నిధులు తీసుకువచ్చి అన్ని విధాల అభివద్ధి చేస్తామన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తొలసారే తనను ఎమ్మెల్యేగా గెలిపించి ఆడపడుచులా ఆదరిస్తు న్నందుకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.ఈ సంద ర్భంగా పలువురు మహిళలు మాట్లా డుతూ ఇళ్ళు, పించన్లు మంజూరు చేయాలని కోరారు.దీనిపై ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్ని కలు లేనప్పటికీ అందరి సమస్యలు తీర్చటానికే ప్రతి గ్రామం పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నామన్నారు. బడుగు,బలహీన వర్గా లకు ఆసరాగా నున్న పార్టీ తెలుగు దేశం మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన మేధ స్సుతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఇంటికి 30 వేల రూపా యలు వరకూ మాత్రమే ఇచ్చే వారని ప్రస్తుతం రూ.1.50 లక్షలు ఇస్తున్నా మన్నారు. అలాగే రెండు వందల పింఛన్ కు బదులు గా ఐదు రెట్లు పెంచి వెయ్యి,15 వం దల రూపాయలు ఇస్తున్న ఘనత టీడీపి ప్రభుత్వానిదేనన్నారు. రైతు, డ్వాక్రా రుణమాఫీతోపాటు సమా జంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గా లను ఆదుకునేందుకు బిసి, కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను అందించి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నా మన్నారు.పేద విద్యార్థులకు విదేశీ విధ్యనందిస్తున్న ఘనత తమ ప్రభు త్వానిదేనన్నారు. వచ్చే ఎన్నికలనా టికి నియోజకవర్గంలోని ప్రతి ఇంటి కి కుళాయి ఏర్పాటుచేసి రక్షిత నీటి ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిపిల సంఘం అధ్యక్షులు వినోద్ రాజు, పార్టీ నాయకులు వెంకటరాజు, కార్యకర్తలతోపాటు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## లాకౌట్ ఎత్తివేసి జ్యూట్ మిల్లులు తెరిపించాలి

కొత్తవలస : కొత్తవలసలో గల ఉమా జ్యూట్ ప్రొడక్ట్సు మిల్లు, శ్రీసాయి ఎంటర్‌ప్రైజెస్ మిల్లులు లాకౌట్ ఎత్తివేసి తెరిపించాలని ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసారు. ఐఎఫ్‌టియు నాయకులు ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్తవలస జంక్షన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేసారు. జ్యూట్ పరిశ్రమ యాజమాన్యం తప్పుడు నిర్ణయంతో కార్మికులను ఇబ్బంది పెడుతుందని అన్నారు. పరిశ్రమలు తెరిపించి కార్మికులను ఆదుకోవాలని తెలిపారు.

జ్యూట్ కార్మికుల పోరాటానికి సిఐటియు మద్దతు

ఉమా జ్యూట్ కార్మికుల పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిఐటియు డివిజన్ కార్యదర్శి డేగల అప్పలరాజు తెలిపారు.

ఉమా జ్యూట్ యాజమాన్యాలు కార్మికుల హక్కులను కాలరానీ విధంగా వ్యవహరిస్తున్నాయని కార్మిక యూనియన్ వ్యవహారంలో యాజమాన్యం తలదుర్చడం చట్ట విరుద్ధమని, కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకోమని తెలిపారు.

అనంతరం తహశీల్దార్‌కి వినతి పత్రం ఇచ్చారు దీనిపై తహశీల్దార్ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ శనివారం చేస్తామని నాటికి జ్యూట్ యాజమాన్యంతో చర్చలు జరిపి న్యాయం చేస్తామని తెలిపారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి అంబళం పూజ



విశాఖపట్నం : అఖిల భారత అయ్యప్పసేవా సంఘం విశాఖనగర శాఖ అనుబంధ సంస్థ అల్లిపురం రామచంద్ర శాఖ వారి ఆధ్వర్యంలో కంకటాల సతీష్ బాలస్వామి 18 సార్లు అయ్యప్ప సన్నిధానానికి వెళ్లివచ్చిన తరుణంలో డాబాగార్డెన్స్ ప్రాంతంలో భారీస్థాయిలో లోక కళ్యాణార్థం వేడుకగా అయ్యప్పస్వామి అంబళం పూజ నిర్వహించారు. గురుస్వాములు నారాయణ కుట్టి, డివిఎన్ మూర్తిల సారధ్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. మంగళ ధ్వని, వేదమంత్ర పఠనముల మధ్య విఘ్నేశ్వర పూజ, లక్ష్మీపూజ, షోడషోపచార పూజ అయ్యప్ప స్వామికి సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. కంకటాల సతీష్ శ్రీలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ అయ్యప్ప స్వామి అవతార విశిష్టతపై ప్రసంగించారు. అయ్యప్పస్వామి వారికి నివేదన నీరాజన మంత్ర పుష్పములు సమర్పించారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదములు అందచేశారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి. రాజశేఖర్, కంకటాల కృష్ణారావు, పీఠం సభ్యులు పరిసర ప్రాంతవాసులు అధికసంఖ్యలో హాజరైనారు.

## తాడిలో పరమశివునికి ప్రత్యేక పూజలు

పరవాడ: పరవాడ మండల వ్యాప్తంగా మూడోవ కార్తిక సోమవారములో భాగంగా మండలములో గల శివాలయాలు కిటకిటలాడాయి. భక్తులు అందరూ శివుడుకి ప్రత్యేక పూజలు చేశారు. అందులో భాగంగా తాడిగ్రామంలో పరమశివుడు అలయంలో భక్తులతో కిక్కిరించుకుపోయింది. మాజీ ఎమ్‌పిపి మాదంశెట్టి నీలబాబు, కొమటి అచ్చిబాబు, కొమటి భాస్కర్, నీలకంఠం తదితర్లు శివున్ని దర్శించికొని ప్రత్యేక పూజలు చేశారు.

## మంత్రి లోకేష్‌కు సిఆర్‌సీఐగ్రాండ్ క్రిస్మస్‌కు ఆహ్వానం



కాకినాడ : రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఐటీ శాఖామాత్యులు నారా లోకేష్‌ను కౌన్సిల్ ఆఫ్ రిఫర్‌మేడ్ చర్చేస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా బిషప్స్ డిసెంబరు 17వ తేదిన కాకినాడలో జరిగే ద్వితీయ సిఆర్‌సీఐ గ్రాండ్ క్రిస్మస్‌కు ఆహ్వానం అందించారు. మేరకు సోమవారం తూర్పుగోదావరి జిల్లా బిషప్ చిర్రా భక్త ఐజాక్ సుకుమార్, పాండిచ్చేరి బిషప్ వి.విజయకుమార్, పాస్టర్లు నతానియేల్ నాయక్, మధు నాయక్, బర్నబాస్, ఏబ్చేజ్‌లు మంత్రి లోకేష్‌ను కలిసి క్రిస్మస్ పండుగ మహాసభకు హాజరు కావాలని ఆహ్వానం పలుకగా, లోకేష్ అంగీకరించి క్రిస్మస్ వేడుకలకు హాజరవుతాననీ తెలిపినట్లు వారు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రజలందరూ కూడా ఈ గ్రాండ్ క్రిస్మస్‌లో పాల్గొని దైవదీవెనలు పొందాలని కోరారు.

### జాతీయ తైక్వాండో పోటీలకు శ్రీవిద్యవికాష్ విద్యార్థి ఎంపిక

కొత్తవలస : జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు కొత్తవలసలో గల శ్రీవిద్యవికాష్ విద్యానికేతన్ విద్యార్థి జి. అరవింద్ సాగర్ ఎంపికయ్యాడని కోచ్ ఎం. ప్రకాష్ తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 26,27,28 తేదీలలో ముంబాయిలో జరుగు పోటీలకు హజరౌతారని తెలిపారు.

## కరుణానిధితో ప్రధాని భేటీ

2019 సార్వత్రిక ఎన్నికల్లో డీఎంకే భాజపాతో పొత్తు కుదుర్చుకుంటుందేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మీడియా నాలుగో స్తంభం

అంతకు ముందు తమిళ పత్రిక దినంతి ప్లాటినం జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న మోదీ.. సమాజంలో మీడియా పాత్రను కొనియాడారు. ఈ రోజు పత్రికలు కేవలం వార్తలను మాత్రమే ప్రచురించడం లేదు. సమాజాన్ని చైతన్యపరుస్తున్నాయి. ఇంకా చెప్పాలంటే మీడియా సమాజాన్ని మారుస్తోంది. అందుకే మీడియాను ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా చెప్పుకొంటాం. మీడియాను ఫోర్త్ ఎస్టేట్ అని మహాత్మాగాంధీ చెప్పారు. పత్రికలకు పవర్ ఉంటుంది. అయితే దాన్ని దుర్వినియోగం చేయడం నేరం అవుతుంది అని మోదీ అన్నారు.

## పాదయాత్ర.. పొర్లుదండాలు పెట్టినా ప్రజలు నమ్మరు

సరికి వైకాపాలో జగన్ కుటుంబ సభ్యులు మాత్రమే మిగులుతారని అన్నారు. తన కేసుల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు జగన్ పాదయాత్ర పేరుతో నాటకమాడుతున్నారని మంత్రి ఆరోపించారు.

## విద్యార్థులను ఉత్సాహపరిచేందుకే ప్రతిభా పురస్కారాలు

సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 800 మంది కూర్చునే విధంగా ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. యూనివర్శిటీలో విద్యార్థుల ఉత్సాహం చూస్తుంటే తనకు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయన్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో తాను, విశాఖ ఆంధ్రా యూనివర్శిటీలో వెంకయ్యనాయుడు చదువుకునే రోజుల్లో చాలా ఉత్సాహంగా ఉండేవాళ్లమని గుర్తుచేసుకున్నారు.

అత్యధిక మంది యువకులున్న దేశం మనది. భవిష్యత్‌లో ప్రపంచ టెక్నాలజీకి నాయకత్వం వహించేంది మనమే. ప్రముఖ సంస్థలు మైక్రోసాఫ్ట్, గూగుల్‌కు భారతీయులే సీఈవోలుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ప్రతిభకు మారుపేరు. విద్యార్థులను ఉత్సాహపరిచేందుకే ప్రభుత్వం ప్రతిభా అవార్డులు ఇస్తోంది. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాష్ట్రాభివృద్ధి ఎంతగానో సహకరించారు. ఆయన ఇప్పుడు రాజకీయాలు చేయలేకపోవచ్చు గానీ.. రాష్ట్రానికి అండగా మాత్రం ఉంటారు. ఓ సాధారణ వ్యక్తి పట్టుదలతో, అకుంఠిత దీక్షతో భారతదేశ రెండో అత్యున్నత పదవిని అధిష్టించడం తెలుగువారికే గర్వకారణం అని చంద్రబాబు అన్నారు.

## రూ. 400 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి అభివృద్ధి

ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కమిటీ జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం ఆగనంపూడిలో నిర్మాణంలో ఉన్న క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించామన్నారు. రూ. 450 కోట్లతో నిర్మిస్తున్న క్యాన్సర్ ఆసుపత్రి భవన సముదాయ నిర్మాణ పనులు ఆరు మాసాల్లో పూర్తి కానున్నాయన్నారు. ఈ ఆసుపత్రి జిల్లాకు తీసుకొచ్చేందుకు తాను ఎంతగానో కృషి చేశానని ఆయన తెలిపారు. ఈ పనులు అన్నీ పూర్తయి, త్వరలో ఈ ఆసుపత్రి పూర్తి స్థాయిలో పని చేయనున్నట్లు తెలిపారు. ఈ ఆసుపత్రిలో అదనంగా 100 పడకలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణలో విశాఖ స్టీల్ ప్లాంట్ పనితీరు బాగుందని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారన్నారు. దీని తోడు మొక్కల పెంపకాన్ని పెద్ద ఎత్తున చేపట్టారని అభినందించారు. వ్యర్థాలత 230 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో మరిన్ని వసతులు మెరుగుపర్చాలని ఆదేశించామని ప్రతీ ప్లాట్‌ఫార్మ్ మీద టాయిలెట్స్ నిర్మించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. దువ్వాడ రైల్వే స్టేషన్‌లో మరో నాలుగు ప్లాట్ ఫార్మ్‌లు నిర్మించాలని తాము చేసిన సూచనలకు రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు. షిరిడీ సాయి, అయ్యప్ప భక్తుల కోసం షిరిడీకి, కొల్లాంకు రైల్వే ఫ్రీక్వెన్సీ పెంచాలని తాను చేసిన సూచనకు రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని, వారానికి కనీసం నాలుగు రోజులు ఈ మార్గాల్లో రైల్వే సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నట్లు ఆయన తెలిపారు. గంగవరం పోర్టు కాలుష్య సమస్యపై కేంద్ర, రాష్ట్ర కాలుష్య నివారణా బోర్డులను పరిశీలించమన్నామని, వాటి నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు నెక్కంటి భాస్కరరావు, శంకర్‌భాయ్, బిస్వజిత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 2018 నాటికి పనులు పూర్తి

460 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం ప్రారంభమైన అఫాసోర్ జూన్‌నాటికి ప్రారంభించటం, 87 కోట్ల రూపాయల వ్యయంతో నాగావళి, వంశధార నిధులు అనుసంధానం, అవసరమున్న చోట ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, సుమారు 115 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణమవుతున్న జిల్లా కార్యాలయం పూర్తి చేయటం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ నాటికి స్థానిక తహశీల్దార్ కార్యాలయ నిర్మాణ పూర్తి చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి రామ్మోహన నాయుడు, జాయింట్ కలక్టర్ చక్రధర బాబు, ఎంపిపి తర్ర రామక్రిష్ణ, ఎఎంసి అధ్యక్షురాలు వలమల విజయలక్ష్మీ కామేశ్వరరావు, కొత్తమ్మతల్లి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బోయిన గోవిందరాజులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొయిన రమేష్, మండల ఉపాధ్యక్షుడు కల్ల నాగయ్యరెడ్డి, సర్పంచ్ డి. సింహద్రి తహశీల్దార్ వాన శివబ్రహ్మనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతిక పురోగామి ఎస్‌బిఐ

మొదలైన ఈ కార్నర్ అందరికీ ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని, ముఖ్యంగా కలెక్టరేట్‌లో తమ పనులను నెరవేర్చుకునేందుకు వచ్చే వారికి, ప్రభుత్వోద్యోగులకు కూడా ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. రీజనల్ మేనేజర్ జి.వి. శాస్త్రి మాట్లాడుతూ తాను రీజనల్ మేనేజర్‌గా విధులు చేపట్టాక నగరంలో ప్రారంభించిన తొలి ఈ-కార్నర్ ఇదేనని, భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలతో ఆధునికమైన ఈ కార్నర్‌లను ప్రారంభించగలమనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మహారాణిపేట చీఫ్ మేనేజర్ ఏఆర్‌ఆర్‌కె శర్మ తమ శాఖ ఖాతాదారులకు ఉత్తమ సేవలను అందించడానికి కంకణం కట్టుకుందని, ఆ దిశగా చేపట్టిన ప్రధానమైన చర్య శాఖలో ఈ-కార్నర్‌ను ప్రారంభించడమేనని అన్నారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ సత్యనారాయణ, అసోసియేషన్, యూనియన్, ప్రతినిధులు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పద స్థలాన్ని ఆర్డీఓ పరిశీలన

గరివిడి: కోడూరు పంచాయితీ పరిధిలో వైఎస్సార్ కాలనీ సమీపంలో సర్వే నెంబర్ 7లో 1,2లో సుమారుగా ఉన్న రెండెకరాల 34సెంట్లు వివాదాస్పద స్థలాన్ని సోమవారం ఆర్డీఓ పరిశీలించారు. గత నాలుగు నెలలుగా ఈ స్థలం ప్రభుత్వానికి అంటూ కోడూరు గ్రామస్తులు వేదిస్తున్నారు. ఈ స్థలాన్ని ఫేకర్ వద్ద నుండి మేం కొనుక్కున్నామని, ఎటువంటి ప్రభుత్వ స్థలాన్ని నేను ఆక్రమించలేదని స్థల యజమాని వేదిస్తున్నారు. నాలుగు నెలలుగా ఈ స్థలం విషయమై అనేక పర్యాయాలు తగువులు పడుతూ పోలీసులకు రెవెన్యూ అధికారులకు కోడూరు గ్రామస్తులు ఫిర్యాదు చేయగా, రెవెన్యూ వారు వచ్చి ప్రభుత్వ స్థలం ఎంతవరకు ఉందో గుర్తించి హద్దులు వేశారు. ఇది ఇలా ఉండగా.. గరివిడికి చెందిన ఒక వ్యాపారవేత్త దీంతో ఈ స్థలం పెద్ద వివాదాస్పదస్థలంగా మారడంతో విజయనగరం ఆర్డీఓ వెంకటరమణ సోమవారం కోడుమ వచ్చి పరిశీలించారు.

# స్వాములకు ఉచిత నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభం



ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బొగ్గు శ్రీను

మాధవధార : ప్రముఖ సంఘ సేవకులు, జై భారత్‌నగర్ గ్రామ అధ్యక్షులు బొగ్గు శ్రీను బర్మాకేంప్‌లో గల ఆయన స్వగృహం అవరణలో గురువారం మాలధారణ ధరించిన స్వాములకు ఉచిత నిత్య అన్నధానం కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బొగ్గు శ్రీను అయ్యప్పస్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పిఠాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలధారణ ధరించిన అయ్యప్పస్వామి మాలధారణ, దుర్గామ్మ మాలధారణ, సాయిబాబా మాలధారణ, వెంకటేశ్వరస్వామి మాలధారణ, వివిద మాలధారణ చేసిన స్వాములకు నిత్యం 500 మందికి పైగా స్వాములకు ఉచితంగా అన్నదానాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు ఎటువంటి డబ్బులు చెల్లించకుండా తమ సొంత నిధులతో ఎర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేది వరకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాములకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఎర్పాట్లు చేసిన్నట్లు తెలిపారు.

ఈ అన్న దాన కార్యక్రమంలో భాగంగా విశాఖ శారదాపిఠాధిపతులు శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహస్వామివారు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్వాములు విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేటి నాగు, శివఅప్పారావు, ఎస్.బాబు, పుక్కెళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బొగ్గు శ్రీను

# పరిశ్రమలు నానో టెక్నాలజీ దిశగా పయనిస్తున్నాయి

## వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు



చెన్నపాటి జగదీష్‌ను సత్కరిస్తున్న వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఏయూ : పరిశ్రమలు నానోటెక్నాలజీ దిశగా పయనిస్తున్నాయని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఇనుస్ట్రుమెంటేషన్ విభాగంలో సెమీ కండక్టర్ నానో వైర్స్ ఫర్ ఆప్టో ఎలక్ట్రానిక్స్ అప్లికేషన్స్' ఒకరోజు వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అపజయాలను సానుకూల దృక్పధంతో స్వీకరించాలన్నారు. వీటి నుంచి అనేక అనుభవాలను పొందడం సాధ్యపడుతుందన్నారు. కష్టించే తత్వం కలిగి ఉంటే ఎంతటి కష్టతరమైన అంశాన్నయినా సులభంగా నేర్చుకోగలమన్నారు. చెన్నుపాటి జగదీష్ ఏయూ పూర్వవిద్యార్థి కావడం గర్వకారణమన్నారు. ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ డిస్టింగ్విష్డ్ ప్రొఫెసర్ జగదీష్ చెన్నుపాటి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికత సామర్ధ్యాలను అందిపుచ్చుకోవడంతో పాటు కష్టించి పనిచేయడం అలవరచు కోవాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ స్కిల్స్‌ను పెపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు.

ఇతరులతో కలసి పనిచేయడం, మన భావాలను పంచుకోవడం ఎంతో కీలకమన్నారు. ఇతరులకు మంచి చేయాలని ఆలోచన కలిగి ఉండాలన్నారు. విభిన్న శాస్త్రాలను అధ్యయనం చేయ డానికి ఎల్లవేళలా సంసిద్ధంగా ఉండాలన్నారు. నూతన రంగాలో పనిచేయడానికి అభిరుచి కలిగి ఉండాలన్నారు. అనంతరం సెమీకండక్టర్ నారో వైర్స్ ఫర్ ఆప్టో ఎలక్ట్రానిక్స్ అప్లికేషన్స్ అంశంపై ప్రసంగించారు. విభాగాధిపతి ఆచార్య డి.వి రామకోటి రెడ్డి మాట్లాడుతూ అపజయాలు విజయానికి మార్గం చూపుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆస్ట్రేలియన్ నేషనల్ యూనవర్సిటీలో ఏయూ విద్యార్థులు ఉన్నత విద్య చదివే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఆచార్య చెన్నుపాటి జగదీష్ అత్యున్నత స్థానాన్ని అందుకోవడం ఏయూకు, తమ విభాగానికి ఎంతో గర్వకారణమన్నారు.

సదస్సు కన్వీనర్ డాక్టర్ రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ సిస్టమ్స్, ఆటోమేషన్‌పై ఇనుస్ట్రుమెంటేషన్ ముడిపడి ఉందన్నారు. నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి యువత సిద్ధంగా ఉండా లన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం చెన్నుపాటి జగదీష్‌ను వర్సిటీ తరపున సత్కరించారు.

# 3 వేల కోట్లతో పేదలకు సొంత ఇళ్లు నిర్మాణం

**- రాష్ట్రంలో 51 వేల మంది పేదలకు ఇళ్ల మంజూరు చేశాము**

**- రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి**



పెందుర్తిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

పెందుర్తి : రాష్ట్రం ప్రతి ఒక్కరికి స్వాంత ఇంటి కళను నిజం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఏంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తి ప్రాంతంలో వివిధ సంక్షేమా పథకాలకు ప్రారంభోత్సవ, శంకుస్ధాపనలు సోమవారం చేశారు. పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మించిన వాకింగ్ కోర్టును, నల్లక్వారీ కాలనీలో హౌసింగ్ కాలనికి ప్రారంభోత్సవం చేశారు. ఉడా కాలనీలో ఎ.సి.కళ్యాణ మండపాన్ని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సభలలో మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నిరంతరం పని చేస్తున్నా రన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 51 వేల మందికి స్వాంత ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. అలాగే కోట్లాది రూపాయులతో వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. దేశంలో ఏక్కడ జరగని అభివృద్ధి ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అమలు జరుగుతుందన్నారు. పెందుర్తి నియోజక వర్గంలోనే నేటి వరకు 52 వేల కోట్ల రూపాయులతో అభివృద్ధి పనులు చేసామన్నారు. ప్రతి జిల్లాలోను ఏడాదికి 8 వేల మందికి హౌసింగ్ కాలనీలు మంజురు చేస్తున్నా మన్నారు. ఒక వైపు మన రాష్ట్రం ఆర్థిక లోటుతో ఏర్పాటు అయిన సరే అభివృద్ధిలో మాత్రం మనము మిగతా రాష్ట్రలు కంటే ముందంజలో ఉన్నామన్నారు. ప్రతి ప్రాంతంలో ఉన్నత విద్యా లయాలు నిర్మించి విధ్యార్డులకు మంచి చదువులు అందిస్తూన్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పెందుర్తి శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, అన్ని ప్రభుత్వ శాఖాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అత్యంత ప్రతిష్టాత్మకంగా నిడ్‌జామ్ క్రీడలు



విశాఖపట్నం: ఈనెల 24,25,26 తేదీలలో నిడ్‌జామ్ (జాతీయ అంతర్ రాష్ట్ర జూనియర్ అథ్లటిక్ మీట్) నిర్వహించనున్నామని, అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా చేయాల్సిందిగా క్రీడల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎల్.వి.సుబ్రహ్మణ్యం అధికారులకు పిలుపు నిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిడ్‌జామ్ క్రీడలకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నదన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించు కుంటున్న నిడ్‌జామ్ క్రీడలు విశాఖలో మూడవసారి జరుపుకుంటున్నామని, కొమ్మాదిలో క్రీడలకు సంబంధించి శిక్షణా కేంద్రాన్ని, గాజువాకలో 150 ఎకరాలలో స్పోర్ట్స్ సిటిని ఏర్పాటు చేయనున్నామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో 60శాతం మంది క్రీడలలో రాణించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. విద్యార్ధులకు చదువుతో పాటు క్రీడలలో కూడా ప్రోత్సహించా లన్నారు. నిడ్‌జామ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.కె.వల్సన్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ క్రీడలకు దేశంలో గల 450 జిల్లాల నుండి సుమారు 4వేల మంది క్రీడాకారులు పాల్గొన నున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో జరిగిన నిడ్‌జామ్ క్రీడలు ఎటువంటి అవాంతరాలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, క్రీడల ఏర్పాట్లకు సంబంధించి కమిటీలను వేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు వసతి సౌకర్యానికి సంబంధించి కళాశాలలు, వసతి గృహాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జివియంసి కమిషనర్ హరినారాయణన్, ట్రాఫిక్ ఎడిషినల్ సిపి మహేంద్రపాత్రుడు, సీపీ రవికుమార్, డా.సిరి, డిఆర్‌ఓ సత్తిబాబు, డిఎస్‌డిఓ జూన్ గెలియట్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కలెక్టర్‌కు

# 13 ఫోన్‌కాల్స్ ద్వారా ఫిర్యాదులు

విశాఖపట్నం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన డయల్ యువర్ కలెక్టర్‌కు జిల్లా నుండి 13 ఫిర్యాదులు ఫోను కాల్స్ ద్వారా అందాయి.

వాటిలో 5 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 2 ఫిర్యాదులు పోలీసు శాఖకు సంబంధించినవి. మిగిలిన 6 ఫిర్యాదులు వివిధ శాఖలకు సంబంధించినవి. నేడు జిల్లా కలెక్టర్ పార్ల మెంటరీ కమిటీతో జరిగిన సమా వేశంలో పాల్గొనుచున్నందున అదనపు జాయింట్ కలెక్టర్ డా.ఎ.సిరి ఫోను కాల్స్‌కు సమాధానమిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డి.ఆర్.ఒ.సత్తి బాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాలకు నష్టపరిహారము అందజేత



పరవాడ : మండలం లోని జవహర్ లాల్ ఫార్మాసీటీ లో ఏజ్ కో బయోఫోర్ పరిశ్రమలో మే-2వ తేదిన జరిగిన ప్రమాదం లో ఐదు గురు మృతి చెందారు. మృతి కుటుంబాలకు రూ.25 లక్షలు చోప్పున నష్టపరిహారం ఇవ్వడా నికి పరిశ్రమ యాజమాన్యం అంగీకరిం చారు. మొదటి విడత జూలై-14తేదిన పరవాడ జిల్లా పరిషత్ అతిదిగృహంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి చేతుల మీదగా మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు అందజేయడం జరిగింది. సోమవారం రెండో విడతగా వెన్నెలపాలెంలో స్దానిక ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి చేతుల మీదగా మృతి చెందిన కులుంబాలకు ఒక్కోక్కరికి రూ.15లక్షలు నష్ట పరిహారం అందజేసారు.ఈ కార్యక్రమం లో జాయింట్ లెబర్ కమీషనర్ వరహాలు రెడ్డి, డెప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టర్స్ ప్రసాద్, లేబర్ ఆఫీసర్ నాగెశ్వర రావు, జెడ్పీటీసీ పైల జగన్నాధరావు, పరవాడ తహ శీల్దార్ మల్లేశ్వర రావు,ఆర్ ఈ సి ఎస్ చైర్మన్ కోటాన అప్పా రావు, పరిశ్రమ హెచ్ ఆర్ మేనేజర్ పాపయ్య దొర తెదేపా నాయుకులు బుగిడి గోవింద్, వియ్యపు చిన్న, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





**భాజాపా కార్యవర్గ సమావేశం 37వవార్డులో బాపూజీ నగర్ కమ్యూనిటి హాల్లో పార్టీ బూత్ లెవెల్ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ విశాఖ నగర జనరల్ సెక్రటరీ అప్పలకొండ యాదవ్, వార్డు అధ్యక్షులు కోరిబిల్లి విజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వార్డులో పోలింగ్ బూత్ ప్రెసిడెంట్‌లకు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయడానికి సూచనలు చేశారు.**



**37వవార్డు పరిధిలో సోమవారం ఇందిరానగర్ -1 కమ్యూనిటీ హాల్‌లో వృద్ధ, వితంతు, వికలాంగులకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అందించిన ఫెన్షన్ కార్యక్రమానికి 37వవార్డు అధ్యక్షులు గంకల అప్పారావు వారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక ఇంటి పెద్ద దిక్కుగా, అన్నగా, కొడుకుగా ఆదరిస్తున్నారని ఆయన చేసిన మేలు మరువకుండా ఆయన శ్రమని గుర్తించి ఆయనకి మనం అండగా ఉండాలని కోరారు.**

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



సింహాచలం : గ్రేటర్ విశాఖ 72వ వార్డ్ సాయినగర్ సమీపంలో బీఆర్టీఎస్ రోడ్డు ప్రమాదం లో భానుమూర్తి (63) వృద్ధుడు మృతి చెందాడు. వేపగుంట నుండి గోశాల వైపు వస్తున్న ఎపి 31 టిబి 9850 నెంబరు గల జివిఎంసి చెత్త వ్యాను సాయినగర్ లో నివాసముంటున్న భానుమూర్తి అనే వృద్ధుడు రోడ్డుపై నడుస్తుండగా బలంగా డి కొట్టడంతో అతడు పక్కన ఉన్న కర్బ్ వాల్ కు తల తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు గోపాలపట్నం ట్రాఫిక్ సిఐ వైకుంఠరావు తెలిపారు. కేసును నమోదు చేసుకుని మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం కెజిహెచ్‌కు తరించినట్లు సిఐ తెలిపారు.

### స్వామివారిని దర్శించుకున్న

## తెలుగు రాష్ట్రాల ఇంకంటాక్స్ జనరల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్టుగేషన్, అరకు ఎంపీ



సింహాచలం : సింహగిరిపై కొలువుతీరి ఉన్న వరహాలక్ష్మీనృసింహ స్వామివారిని తెలుగు రాష్ట్రాల ఇంకంటాక్స్ జనరల్ డైరెక్టర్ (ఇన్వెస్టుగేషన్) శ్రీమతి నినా నిగమ్ ఐ ఆర్ ఎస్, కొత్తపల్లి గీత తదిరతులు దర్శించుకున్నారు.వీరికి ఆలయ మర్యాదల ప్రకారం సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వివిఎస్స్ ప్రసాద్ పూలమాల ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు.

తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు . వేదనాదాల నడుమ బేడా ప్రదక్షణ చేసారు. స్వామివారికి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు.సహాయ కార్యనిర్వహణాధికారి వారికీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధప్రసాదాలు అందజేశారు.

# విజయభాను

## సంపాదకీయం

### పురుష, స్త్రీ అంతరం

మహిళల సమానత్వానికి సంబంధించి గణనలోకి తీసుకున్న అన్నిరంగాలను ప్రాతిపదికగా చూస్తే భారత్ 108 స్థానంలో ఉన్నది. మహిళల రాజకీయ సాధికారితతో పోలిస్తే, ఆరోగ్యం, విద్య, ఆర్థిక భాగస్వామ్యంలో బాగా వెనుకబడి ఉన్నది. చాలా వరకు మహిళలు పెద్దగా గిట్టుబాటు లేని పనుల్లో చేరుతున్నారు. శిశు సంరక్షణ వంటి కొన్ని రంగాలలో ఆదాయమే ఉండదు. చైనా వందవ స్థానంలో ఉందీ అంటే అక్కడి సామాజిక పరిస్థితిలో పెద్దగా పరివర్తన చోటు చేసుకోలేదని అర్థమవుతున్నది. మహిళల ఆరోగ్యం విషయంలోనైతే 144వ స్థానంలో ఉన్నది. భారత్, చైనా ఆర్థిక రంగంలో దూసుకుపోతున్నాయనే మాట ఈ మధ్య పదేపదే వినబడుతున్నది. సమాజంలో సగభాగమైన మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు లభించాల్సింది పోయి మరింత తగ్గిపోవడం విచారకరమైన పరిణామం. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలలోని వివిధ రంగాల్లో స్త్రీలకు పురుషులకు కొన్నేండ్లుగా అంతరం తగ్గుతూ ఉన్నది. కానీ ఈ ఏడాది మాత్రం స్త్రీ పురుష సమానత్వంలో వివిధ దేశాలు కొంత వెనకడుగు వేసినట్టు ప్రపం చ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం- డబ్ల్యుఈఎఫ్) సాగించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. డబ్ల్యుఈఎఫ్ గురువారం వెల్లడించిన నివేదిక ప్రకారం- మహిళల పురోగతి హఠాత్తుగా నిలిచిపోవడమే కాకుండా తిరోగమించింది. ప్రపంచ ఆర్థిక వేదిక అంతర్జాతీయ స్త్రీ పురుష అంతర సూచికను 2006 నుంచి ఏటా ప్రచురిస్తున్నది. ఈ అధ్యయన నివేదికలను వెలువరించడం మొదలైన నాటినుంచి దశాబ్దకాలంగా స్త్రీ పురుష అంతరం తగ్గుతూ వస్తున్నది. కానీ ఈ 2017లోనే మళ్ళా అంతరం పెరిగిపోయింది. విద్య, ఆరోగ్యం, ఆర్థిక అవకాశం, రాజకీయ సాధికారత అనే నాలుగు అంశాల ప్రాతిపదికగా ప్రపంచ ఆర్థిక వేదిక తన అధ్యయన వివరాలను వార్షిక నివేదికలుగా వెలువరిస్తుంది. కొన్నేళ్ళుగా మహిళలు విద్య, ఆరోగ్య రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించారు. ప్రత్యేకించి స్వీడన్ వంటి నార్డిక్ దేశాలలో అంతరాలు దాదాపుగా లేని పరిస్థితి ఏర్పడుతున్నది. మిగతా దేశాలలో కూడా మహిళల పురోగతి మెల్లగానే ఉన్నప్పటికీ, ముందడుగు మాత్రం పడుతున్నది. కానీ తిరోగమనం కనిపించడం మాత్రం ఇదే మొదటిసారి. ప్రపంచమంతా అభివృద్ధి చెందుతున్నట్టు కనిపిస్తున్నా, వాస్తవ పరిస్థితి ఎట్లున్న దో ఈ ప్రపంచ ఆర్థిక వేదిక వెల్లడించిన నివేదిక స్పష్టం చేస్తున్నది. ఈ ఏడాది అభివృద్ధి పోకడలను బట్టి లెక్కిస్తే, మహిళలు పురుషులతో సమానంగా నిలువడానికి విద్యారంగంలో కనీసం పదమూడేండ్లు పడుతుం ది. విద్యారంగం మాత్రమే కొంచెం ఆశాజనకంగా ఉన్నది. విద్యారంగంలో మహిళలకు సమానావకాశాలు దక్కుతున్నప్పటికీ, మిగతా అవకాశాలు మాత్రం దక్కడంలేదు. రాజకీయ భాగస్వామ్యం లో అంతరాలు తొలుగడానికి 99 ఏండ్లు పడుతుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీ య భాగస్వామ్యం 23 శాతం మాత్రమే ఉన్నది. కార్యస్థలాల్లో సమానావకాశాలు పొందడానికి 217 ఏండ్లు పడుతుందంటే అంతరాలు ఎం తగా పెరిగిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. 2014లో సాధించిన పురోగతి ప్రకారం ఎనభై ఏండ్లలో సమానత్వం లభిస్తుందని అంచనా వేశారు. కానీ గతేడాది నాటికి ఈ అంచనా 170 ఏండ్లకు పెరిగిపోయింది. ఇప్పుడు ఈ రెండు శతాబ్దాలు గడిచినా తీరని కలగా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడ్డది. నిజానికి స్త్రీ పురుష అంతరాలు తొలిగిపోతే ఏ దేశమైనా మరింత సంపన్నం అవుతుంది. చైనాలో అంతరా లు తొలిగిపోతే స్థూల దేశీయోత్పత్తి అదనంగా 2.5 ట్రిలియన్ డాలర్ల మేర పెరుగుతుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ 1,750 బిలియన్ డాలర్ల మేర వృద్ధి చెందుతుంది. ఫ్రాన్స్, జర్మనీ దేశాలు చెరి 300 బిలియన్ డాలర్ల మేర సంపద్వంతం అవుతాయి. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములైతే ఏ దేశమైనా బాగుపడుతుందే తప్ప నష్టపోదు. కానీ అభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేయడంలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ కనబరుచడం లేదనేది ప్రపంచ ఆర్థిక వేదిక తాజా నివేదికను బట్టి తెలిసిపోతున్నది. ప్రగతి అంటే ఆర్థిక రంగంలో సాధించిన అభివృద్ధి అనే దృక్పథం ప్రపంచ వ్యాప్తంగా బలపడి ఉన్నది. కానీ సామాజికాభివృద్ధిని పరిగణనలోకి తీసుకొని విధానాల రూపకల్పన చేయాలనడానికి నార్డిక్ దేశాలు ఉదాహరణ. ఒక్క మహిళలపై విషయంలోనే కాదు, మొత్తం సామాజికాభివృద్ధిలో నార్డిక్ దేశాలు ముందుండటానికి కారణం అక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే. అందుకే నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్ మొదటి అయిదు స్థానాల్లో ఉన్నాయి. అగ్రరాజ్యంగా గుర్తింపు పొందిన అమెరికా 49వ స్థానంలో కొట్టుమిట్టాడుతున్నది.

## స్వామి అప్పన్న
# ప్రజా సంకల్ప యాత్ర ఎటువంటి ఆటంకం లేకుండా సాగాలి



సింహాచలం : గ్రేటర్ విశాఖ 72వ వార్డ్ తొలిపావంచవద్ద వైకాపా అభిమానులు, కార్యకర్తలు, నాయకులూ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ఎటువంటి ఆటంకం లేకుండా సాగాలని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అక్రమాని వెంకటరావు మాట్లాడుతూ పాద యాత్ర సందర్భంగా ప్రజలంతా జగన్‌కు అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో కొలుసు ఈశ్వరరావు, వర్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్ద పీట
## పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



సబ్బవరం: రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో వున్నా తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండలంలోని అంతకాపల్లి పంచాయితీలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని ముందుగా రావలమ్మ పాలెం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఈ 3 సంవత్సరాల కాలంలో అంతకాపల్లి పంచాయితీకి 8కోట్లు నిధులు ఇచ్చి అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసు కెళ్ళడానికి సిఎం చంద్రబాబు నాయుడు వినూత్నమైన పద్ధతిలో ఇంటింటా తెలుగుదేశం ప్రవేశ పెట్టిందన్నారు. మీ ఇంటికి వస్తారు. మీ సమస్యవుంటే చెప్పండి. ఆ సమస్యలు సీఎంకి వెళుతుందన్నారు. ప్రభుత్వం చంద్రన్నబీమా, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ, పెన్షన్‌లు, మరుగుదొడ్లు, ఎన్టీఆర్ భరోసా, ఎన్టీఆర్ ఇల్లు, పలు సంక్షేమ పథకాలు ఇస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

ఇంకా పథకాలు అందని వారు తమ పేర్లను ఆన్‌లైన్ చేసుకుంటే జనవరిలో జరిగే జన్మభూమిలో అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని అన్నారు. అంతకాపల్లిలో కల్యాణ మండపానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని, పంచాయితీల్లోను బీటీ రోడ్లు నిర్మాణం చేయాలని, అంతకాపల్లి వాటరు ట్యాంక్ సరిపోలేదు, మరొక ట్యాంక్ మంజూరు చేయాలని కోరారు. అవన్నీ ఎమ్మెల్యే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఇసిఎస్ చైర్మన్ కొటాన అప్పారావు, జెడ్పీటీసీ గేదెల సత్యనారాయణ, శరగడం శంకరరావు, దొడ్డి ప్రకాష్, రొంగలి దేముడు బాబు, సబ్బవరపు నర్సింహమూర్తి, కొల్లి అప్పలనాయుడు, గవర అప్పారావు, కరణం రాము నాయుడు, దాసరి రమణ, అక్కిరెడ్డి దుర్గినాయుడు, మడ్డు సూర్య నారాయణ, రేసిపూడి రమణ, మరియు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతి పాలిటెక్నిక్‌లో వృత్తి నైపుణ్యత శిక్షణ

అచ్యుతాపురం : స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రధానమంత్రి కౌసల వికాస యోజన పథకంలో భాగంగా వృత్తి నైపుణ్యత శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో అసిస్టెంట్ సర్వేయరుకు 5వ తరగతి, ఫీల్డ్ టెక్నిషియన్‌కు 10వ తరగతి, ప్లంబర్, వెల్డింగ్ టెక్నీషియన్‌కు 10వతరగతి ఉత్తీర్ణులైనవారు అర్హులని తెలిపారు.

ఆసక్తి గల అభ్యర్థులు 9642365636 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. ఈ కోర్సులకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి అనుమతి జారీ చేశారని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో
# రూ.60వేలు చెక్కులు అందజేత : ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: ఇంట్లో ఎవరైనా అనారోగ్యం బారిన పడితే వైద్యం, మందుల ఖర్చులకు దిగులు చెందవద్దని, మీకు అండగా ప్రభుత్వం వుంటుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ వైద్య, సేవ, ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆ కుటుంబాలకు చేయూత అందిస్తామని వివరించారు. అనారోగ్య విషయాన్నీ తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. 23వవార్డు, చెంగళరావు పేటకు చెందిన అల్లు నాగేంద్ర విఠల్, గన్నేరు వీధికి చెందిన కారి పద్మ అనారోగ్యం బారిన పడ్డారు. వైద్యం, మందుల ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వారి దయనీయ పరిస్థితుల గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందజేశారు. అల్లు నాగేంద్ర విఠల్‌కు రూ.40వేలు, కారి పద్మకు రూ.20వేలు చెక్కులను సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యమన్నారు. అనారోగ్యం బారినపడితే నేరుగా విషయం చెప్పవచ్చన్నారు. లేదంటే డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌లోనైనా విషయం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేదారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### స్నేహం అంటే...

కుల మతాలకు అతీతమై
మనస్సులలో మమేకమై
మాధుర్య సుగంధాలను
విరాజిల్లే పరిమళపుష్పం ..'స్నేహం'

తన పర బేధాలను,
పెద్దా చిన్న తారతమ్యాలను
దరిచేరనివ్వని...
మానవుని మానస పుత్రిక ...'స్నేహం'

దాపరికాలకు తావులేని
స్వచ్ఛతకు మారుపేరై
నా అన్న వారు లేని సమయాన
నే నున్నానన్న బరోసా ...'స్నేహం'

ఆది అంతంలేని
అపురూప జ్ఞాపకం
ఆచంద్రార్కం మానవుని మనస్సులో
చిగురించే అనుభూతి ...'స్నేహం'

కాలం కొలవలేని
ఎన్నో వసంతాలను చూసి
భవిష్యత్తులో మరెన్నో వసంతాలను
వీక్షించే వెన్నల మాధుర్యం ...'స్నేహం'

హద్దులు ఎల్లలు ఎరుగనిది
విశ్వశాంతికై జనియించిన ఏకైక మూలకం ...'స్నేహం'

కవిత రచన
ఆర్.శంకర్
సెల్ నెం: 9849213779

# పంచాంగం

మాసం : కార్తీక, తిథి : చవితి రా.2.37; మృగశిర రా.10:38 ఉ.శే.వ.7.00 వ

మంగళవారం 07-11-2017

**మేషం :** ఆరోగ్యరీత్యా తగు జాగ్రత్తలు అవసరం. అనవర ప్రయాణాలు, ఖర్చులు అధికం. కోపతాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందరపాటుతనం వల్ల ప్రియ తములను దూరం చేసు కుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

**వృషభం :** వృత్తి వ్యాపారాల యందు మంచి ధనలాభం, నూతన వ్యక్తులతో పరిచయాలు, దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసుకుంటాయి.

**మిధునం :** శారీరక అలసట, అనవసరపు ప్రయాణాలు, ప్రయాణాల వలన అలసట, చిరాకు కలుగును. మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంతమవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పులు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి.

**కర్కాటకం :** ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి.

**సింహం :** ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు.

**కన్య :** కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

**తుల :** చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అనుకూలత, దైవదర్శనం కలుగును. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

**వృశ్చికం :** ఆర్థిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది.

**ధనుస్సు :** కొత్త వారితో పరిచయాలు పెరుగుతాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలం. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి.

# కొబ్బరితో కోటి లాభాలు

## సంకీర్తన



మదర్స్ డే, ఫాదర్స్ డే ఇంకెన్నింటికో వాటి వాటి విశిష్టతలను పేర్కొంటూ ప్రత్యేకంగా ఒకరోజు ఉన్నప్పుడు కొబ్బరికాయకు ఎందుకు ఉండకూడదు? అదే చర్చ జరిగి ఇప్పుడు కొబ్బరికాయలకో దినం నిర్వహించాలని నిర్ణయించారు. జాతీయ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కోకనట్ డెవలప్ మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాలు సెప్టెంబర్ 2న జరుగనున్నాయి. అంతేకాదు ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యునిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే.

కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభకారార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతి శయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరికాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే .వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అదారపడివున్నాయి. కోట్లాదిమంది జనం కొబ్బరి పంటనే జీవనాదారం చేసుకుని వుంటున్నారు .

కొబ్బరికాయలో నలబె%తొమ్మిది శాతం లారిక్ యాసిడ్ వుంటుంది .ఇది తల్లి పాలకు దాదాపు సరి సమానం అంట. కొబ్బరినూనెలో వుండే పాటియాసిడ్స్, వైరల్, ఫంగల్, బ్యాక్టీరియల్ వంటి మానవజాతి ఎదుర్కునే రుగ్మతలను తగ్గించడములో సహాయ పడతాయి. పోషకాలతో కూడిన ఆహారాన్ని ,పానీయాన్ని అందిచడముతో పాటు ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. కొబ్బరి చెట్టులో ప్రతీ భాగము అన్నిరకాలగాను ఉపయోగ పడుతొంది. అందుకే దీనిని మానవుల పాలిట కల్ప వృక్షము అంటారు.

***విజయవాడలో సదస్సు***

విజయవాడలో ఎంజీ రోడ్డులో స్వర్ణ వేదికలో కొబ్బరికాయల దినోత్సవం కార్యక్రమం జరగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 500 మందికి పైగా కొబ్బరి సాగు రైతులు ఈ సదస్సుకు హాజరవుతారని అంచనా. కొబ్బరికాయల వాడకం ప్రాముఖ్యంపై ప్రజలకు తెలియజేయడం కూల్‌డ్రింక్‌ల కన్నా సహజసిద్ధమైన కొబ్బరి నీళ్లు తాగడంలో ప్రయోజనాలు వివరించడం కొబ్బరి పరిశ్రమలో పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాల ప్రధాన లక్ష్యం.

ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం

ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యునిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే. కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభ కార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతిశయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరికాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే.

వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అధారపడివున్నాయి . కోట్లాదిమంది జనం కొబ్బరిపంటనే జీవనాధారం చేసుకుని వుంటున్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో

# పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నాతవరం : మండలంలో అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు తెలిపారు.

సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో పెద జగ్గంపేట ఒకటి, రెండు కేంద్రాల్లో ఆయా పోస్టులు ఓసి కేటగిరికి కేటాయించినట్లు చెప్పారు. వైడిపేట రెండో కేంద్రంలో ఆయా పోస్టు బిసి బి అభ్యర్థులకు, వైడిపేట నాల్గో కేంద్రంలో ఆయా పోస్టు ఎస్టీ అభ్యర్థులకు కేటాయించామన్నారు. ములగపూడి అంగన్వాడీ కేంద్రంలో మినీ కార్యకర్తకు ఓసి అభ్యర్థులకు, మన్యపుర్టల శివారు కొత్తరామచంద్రపురం అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఓసి అభ్యర్థులకు రిజర్వ్ అయినట్లు చెప్పారు. సరుగుడు శివారు అసనగిరిలో అంగన్వాడీ కేంద్రంలో మినీ కార్యకర్త కోసం ఓసి అభ్యర్థులకు కేటాయించామన్నారు. ఆసక్తి గల అభ్యర్థినులు రిజర్వేషన్ ప్రతిపాదనకన ఈ నెల 10లోగా మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మినీ కార్యకర్త పోస్టుకు 10వ తరగతి ఉత్తీర్ణతతో పాటు, జులై ఒకటికి 21 వయసు నిండి 35 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఆయాకు ఏడో తరగతి పాసై వయస్సు 21 ఏళ్లు పైబడి 35 ఏళ్ల లోపు ఉండాలని వారు సూచించారు.

# ముగ్గురు మిలీషియా సభ్యుల అరెస్టు

కొయ్యూరు : ముగ్గురు మావోయిస్టు మిలీషియా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిని ఎంఈఎం కోర్టులో హాజరు పరచనున్నట్లు కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం మండలంలో నిమ్మలపాలెం రేవళ్లు గ్రామాల మధ్య మంప ఎస్సై డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు మావోయిస్టు మిలీషియా సభ్యులు పట్టుబడ్డారని వివరించారు. విధి నిర్వహణలో భాగంగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రేవళ్లు సమీపంలో మఠంభీమవరం పంచాయతీ శివారు పుట్టకోట గ్రామానికి చెందిన జర్తా పాల్ ప్రసాద్(31), జర్తా బాలకృష్ణ(28) అనే ఇద్దరు పోలీసు బలగాలను చూసి అనుమానస్పద రీతిలో వెనక్కి పరుగు తీశారు. దీంతో వారిని వెంబడించి అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా వారు మావోయిస్టు మిలీషియా సభ్యులు వెల్లడించారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం మంప సమీపంలో వాహన తనిఖీ నిర్వహిస్తుండగా బూదరాళ్ల శివారు కునుకూరు గ్రామానికి చెందిన వంతల బాలరాజు పోలీసు బలగాలను చూసి అనుమానస్పద రీతిలో పారిపోయేందుకు ప్రయత్నించగా అతడిని అదుపులో తీసుకొని ప్రశ్నించగా అతనూ మావోయిస్టు మిలీషియాగా తెలిపాడని వివరించారు. పట్టుబడిన ఈ ముగ్గురిని అరెస్టు చేసి ఎంఈఎం కోర్టులో హాజరు పర్చినట్లు సిఐ తెలిపారు.

# గ్రేడింగ్‌పై అంగన్వాడీలో అవగాహన



**పాప భుజ కొలతను కొలుస్తున్న ఏసిడిపిఒ రమణి**

నర్సీపట్నం : అంగన్వాడీ లబ్ధిదారుల ఖచ్చితమైన ఎత్తు బరువుతో పాటు భుజకొలత ప్రకారం వాస్తవ ఎదుగుదలను వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని నర్సీపట్నం ఏసిడిపిఒ జివి.రమణి సూచించారు. సోమవారం ప్రాజెక్టు కార్యాలయంలో నర్సీపట్నంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు గ్రేడింగ్ విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్న పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు కిశోర్ బాలికలకు కూడా వారి యొక్క బరువు, ఎత్తు విషయాలను తల్లిదండ్రులకు తెలియజేయాల్సి ఉందన్నారు. దీనిపై 6 నుండి 8 వరకు ప్రాజెక్టు కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సూపర్ వైజర్లు విజయ, చిన్నారి, లక్ష్మి, చంద్రమ్మ, రమణమ్మ, ఐ.సత్యవతితో పాటు అందరి సూపర్‌వైజర్లకు గ్రేడింగ్ విధానంపై అవగాహన కల్పించామన్నారు.

# రేవుపోలవరం సముద్రంలో విద్యార్థి గల్లంతు

ఎస్ రాయవరం/పాయకరావుపేట : విశాఖ జిల్లా ఎస్ . రాయవరం మండలం రేవుపోలవరం గ్రామం సముద్ర తీరంలో స్నానానికి వెళ్ళిన విధ్యార్థి అలల తాకిడికిగురై సముద్రంలో గల్లంతయ్యాడు.

వివరాల్లోకెళితే యలమంచిలి మండలం రుక్మిణీపురం గ్రామానికి చెందిన 10వ తరగతి విధ్యార్థి తన స్నేహితులతోపాటు ఆదివారం ఉదయం పర్యాటక ప్రాంతమైన ఎస్ రాయవరం మండలం రేవుపోలవ రం సముద్ర తీరానికి వెళ్ళాడు. అక్కడ స్నేహితులతో కలిసి స్నానం చేయటానికి సముద్రంలోకి వెళ్ళాడు. హుషా రుగా కేరింతలు కొడుతూ ఆదమరుపుగానున్న సమయంలో ఒక్కసారిగా వచ్చిన పెద్ద అలల ఉధృతికి అప్పలరాజు నీటిలో మునిగిపోవటంతో సము ద్రంలో గల్లంతయ్యాడు. దీనిని గమనించిన అతని స్నేహితులు హాహాకారాలు చేయటంతో స్థానిక మత్స్యకారులు గాలింపు చేపట్టి నప్పటికీ ఫలితం లేకపోయింది. దీనిపై



సమాచారా న్నందుకున్న స్థానిక ఎస్ ఐ అరుణ్ కుమార్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సరదాగా పిక్నిక్ కు వెళతానని చెప్పిన అప్పలరాజు తిరిగిరాని లోకాలకు తరలిపోవ టంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతుండటంతో రుక్మిణీ పురం గ్రామంలో విషాధ చాయలు అలముకున్నాయి.

# ఆస్తి తగాదాల నేపథ్యంలో వ్యక్తి ఆత్మహత్య యత్నం



నర్సీపట్నం : కుటుంబ ఆస్తుల తగాదా నేపథ్యంలో వేములపూడి గ్రామానికి చెందిన బంగారు కృష్ణ(25) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే అతన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రధమ చికిత్స చేశారు.

ప్రస్తుతం ఇతనికి ప్రమాదం ఏమి లేదని ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ సుధాశారదా తెలియజేశారు.

# చురుగ్గా సబ్‌స్టేషన్ పనులు

యలమంచిలి రూరల్ : మండలంలో పురుషోత్తపురం సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న ఈ సబ్‌స్టేషన్ పూర్తయితే యలమంచిలి మండలంలోని పులపర్తి, పోతురెడ్డిపాలెం, ఏటికొప్పాక, లక్కవరం, పురుషోత్తపురం, కృష్ణాపురం, కొత్తలి, రేగుపాలెం, లైనుకొత్తూరు తదితర 16 గ్రామాలకు విద్యుత్ కష్టాలు తీరనున్నాయి. లోఓల్టేజి సమస్య కూడా తీరుతుందని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతున్నారు.

## ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి

రోలుగుంట : ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వ అధికారంలో వచ్చాక కిరోసిన్, పంచదార నిలుపుదల చేసిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ రోజురోజుకు నీరుకారుస్తున్నారన్నారు. ప్రస్తుతం రిలయన్స్ వంటి ప్రైవేటు సంస్థలకు కట్ట పెట్టేందుకు ఈ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, వాటిని విరమించుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో మరింత పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## జగన్ పాదయాత్ర విజయవంతానికి పూజలు



పూజలు చేస్తున్న దృశ్యం

రావికమతం : వైసిపి అధినేత జగన్ సంకల్ప యాత్రకు విజయవంతం కావాలని మండలంలోని గొంప గ్రామంలోని కనకదుర్గ ఆలయంలో డిసిఎంఎస్ చైర్మన్ ముక్కా మహాలక్ష్మి నాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ గుమ్మిడు సత్యదేవా, మండల పార్టీ అధ్యక్షులు పతివాడ చిన్నంనాయుడు, శీలం శంకర్ తదితరులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడం కోసం ఈ యాత్ర చేపట్టారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ అవలంభించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రస్తుతం రాష్ట్రంలో అమలు కావడంలేదన్నారు. ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాక్షేత్రంలో నిలపడం కోసమే ఈ పాదయాత్ర జగన్ చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి శ్రేణులుపాల్గొన్నారు.

## ఉత్సాహవంతంగా క్విజ్ పోటీలు




నర్సీపట్నం : పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. 40 పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినీ, విద్యార్థులు ఇందులో పాల్గన్నారు. చోడవరం ప్రాంతానికి చెందిన క్విజ్ మాస్టార్ భద్రమహంతి వెంకట్రావు ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శేషగిరి, రమేష్, సురేష్ పాల్గన్నారు. క్విజ్ పోటీలను ఉన్నత పాఠశాల స్థాయిలో నిర్వహించారు. పిఆర్‌టియు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలు తుది దశకు రానున్నాయని ఉపాధ్యాయులు తెలిపారు.

## చెట్లతో విద్యుత్‌కు అంతరాయం

లక్కవరపుకోట : లక్కవరపుకోట మండల కేంద్రంలో చెట్ల వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నది. లక్కవరపుకోట గ్రామం మెయిన్‌రోడ్డులో ఎమ్డీఒ ఆఫీసు దగ్గరలో పెద్ద మర్రిచెట్లు, ఇతరత్రా చెట్లు వున్నాయి. ఈ చెట్లు కొమ్మలు విద్యుత్ వైర్లకు అడ్డం పడినపుడు సరఫరాలో లోపం వస్తున్నది. మెయిన్‌రోడ్‌లో ప్రధానమైన బ్యాంకులు, ఆఫీసులు వీటికి అనుబంధంగా వ్యాపార సంస్థలు నడుస్తున్నాయి. విద్యుత్ అంతరాయం తరచూ ఏర్పడుతున్నది. దీనితో ఆఫీసువాళ్ళు, వ్యాపార సంస్థలు, వీటి పనులపై వస్తున్న ప్రజలు నిత్యం ఇబ్బందులుపడుతున్నారు. ముఖ్యంగా మర్రిచెట్టు ఊడలు వైర్లకు అడ్డంపడిన ప్రతిసారి ట్రాన్సుఫార్మరు వద్ద ఫ్యూజ్‌లు పోయి లోవోల్టేజీ సమస్య ఏర్పడుతున్నది. వెంటనే విద్యుం శాఖ అధికారులు వైర్లకు అడ్డంపడిన జంగిల్ క్లియర్ చేసి, విద్యుత్ శాఖ సమస్యను పరిష్కరించవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## 16వ తేదీ నుండి మండల కేంద్రంలో బిల్లులు చెల్లింపులు

### ఏపిఓ వెంకటప్పలనాయుడు

దత్తిరాజేరు: విజయనగరంలో గల కార్పోరేషన్ బ్యాంకు ఖాతాలలో ఇప్పటివరకు బిల్లులు చెల్లింపులు జరగని వేతనదారులకు ఈనెల 16వ తేదీ నుండి మండల కేంద్రంలో బిల్లులు చెల్లింపులు జరగనున్నట్టు ఏపిఓ వెంకటప్పలనాయుడు తెలిపారు. ఎవరెవరికి ఈ బ్యాంక్ నుంచి నగదు అందాల్సి ఉందో వారి పేర్లను ఆయా గ్రామం ఫీల్డ్ అసిసెంట్స్‌కు ఇస్తామని, వాళ్లు ఎప్పుడు రావలో కూడా ఫీల్డ్ అసిసెంట్స్‌తో చెప్తామన్నారు.

## సాంస్కృతీ, సాంప్రదాయాలకు

# పెద్దపీట వేయాలి

### మంత్రి సతీమణి చింతకాయల పద్మావతి

### ధర్మసాగరంలో అంగరంగ వైభవంగా బోయాలమ్మ పండుగ

### నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు



పండుగలో పాల్గొన్న మంత్రి సతీమణి పద్మావతి

నర్సీపట్నం : సాంస్కృతి, సాంప్రదాయాలకు యువత పెద్ద పీట వేయాలని ధర్మసాగరం దత్తత గ్రామ స్వీకరణ గ్రహీత చింతకాయల పద్మావతి(మంత్రి అయ్యన్న సతీమణి) అన్నారు. ధర్మసాగరం గ్రామంలో సోమవారం శ్రీ బోయాలమ్మ అమ్మవారి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి అమ్మవారికి పసుపు, చీర సమర్పించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి మాట్లాడారు. గ్రామంలో ఈ రకమైన పండుగలు చేయడం వల్ల వ్యక్తుల మధ్య, కుటుంబాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయన్నారు. గ్రామంలో సకల సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రతీ వీధిలో డ్రైన్‌లు, మంచినీటి సౌకర్యాలు కల్పించామన్నారు.

ఎంపిపి సుకల రమణమ్మ దంపతులు మాట్లాడుతూ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా ఈ పండుగ నిర్వహిస్తామన్నారు. పండుగ నేపథ్యంలో గ్రామంలో లైటింగ్ ఏర్పాట చేసి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డాన్స్‌బేబి డ్యాన్స్, సినిడూప్స్, ఆర్కెస్ట్రా, బుర్ర కథ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సుకల అప్పలనాయుడు, వేమవరపు సత్యనారాయణ, బీమిరెడ్డి గోవింద, సుకల కృష్ణ, వేమవరపు సత్తిబాబు, యువత పాల్గొన్నారు.

# లోపభూయిష్టంగా కూచిపూడి టీచర్ల నియామకం

### రాష్ట్ర ప్రభుత్వ కూచిపూడి నాట్యాచార్యుల సమాఖ్య సమన్వయకర్త డా. సాయి జ్యోతి ఆవేదన




***విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సాయి జ్యోతి***

విశాఖపట్నం : ప్రభుత్వ పాఠశాలల్లో 'కూచిపూడి' నాట్యాచార్యుల (టీచర్ల) నియామకం, విధుల కేటాయింపు నిర్దుష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, వాటిని పాటించక, గందరగోళంగా, లోపభూయిష్టంగా తయారైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కూచిపూడి నాట్యాచార్యుల సమాఖ్య సమన్వయకర్త డాక్టర్ పి. సాయి జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం(వీజేఎఫ్) ప్రెస్ క్లబ్‌లో సోమవారం సమాఖ్య ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ సాయి జ్యోతి మాట్లాడుతూ అన్ని అర్హతలు, ప్రమాణాలు ఉన్న కూచిపూడి నిపుణును డీఎస్సీ ద్వారా టీచర్లుగా నియమిస్తామని గత నాలుగేళ్లుగా ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చకుండా, కనీసం కాంట్రాక్టు పద్ధతిలోనైనా వీరిని నియమిస్తున్నట్టు వ్యక్తిగత ఉత్తర్వులివ్వకుండా 'కాకితో కబురు పంపి' ఫలానా చోటికి వెళ్లి పనిచేయండని మౌఖిక ఆదేశాలివ్వడం, ఆమేరకు ఆయా పాఠశాలలకు వెళ్లిన తమను ఉత్వర్వులేవి? అని ప్రధానో పాధ్యాయులు, సిబ్బంది వేసే ప్రశ్నలకు తాము తెల్లమొహాలేసుకుని చూడ్డం అవమానకరంగా ఉందన్నారు.

కేవలం 12వేల రూపాయల 'గౌరవ వేతనానికి' ఒక్కో టీచర్ మూడు, నాలుగు పాఠశాలల్లో నాట్య విద్య బోధించాలని శిక్షణ తరగతుల్లో చెప్పి, మారు మూలల్లోని ఒక్కో పాఠశాలకూ 40-100 కిలో మీటర్ల దూరం వెళ్లి రావడం ఎంత కష్టమో ఆలోచించాలని సాయిజ్యోతి అన్నారు.

అలాగే టీచర్ల నియామకానికి ఎటువంటి మార్గనిర్ధేశకాలు లేక... వయస్సు, సర్టిఫికేట్, డిప్లమా, డిగ్రీ, పీజీ, డాక్టరేట్ వంటి విద్యార్హతల తారతమ్యం పరిగణలోకి తీసుకోకుండా అందర్నీ ఒకే గాటికి కట్టి వెళ్లి పాఠాలు చెప్పండి అనడం ఎక్కడి చిత్తశుద్ధి? అని సాయి జ్యోతి ప్రశ్నించారు.

## హైకోర్టు తీర్పు అమలు చేయండి

గరివిడి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఫేకర్ పనిచేస్తున్న వేగన్, లారీ లోడింగ్ కార్మికులందరినీ ఫేకర్ యాజమాన్యం పనిలోకి తీసుకోవాలని ఫేకర్ లేబర్ యూనియన్ అధ్యక్షులు గంట పాపారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేకర్ యాజమాన్యం కార్మికులకు బదులుగా యంత్రాలను ఉపయోగించి పని చేయిస్తుండడం దారుణమన్నారు. కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

**IN THE HON'BLE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE; VISAKHAPATNAM**
**SOP 26/2017**

**Between:**
**Smt.Ganti Vijaya ...Petitioner**
**And**
**1. East coast Railway's Rep by its General Manager Bhubaneswar, Orissa State.**
**2. Divisional Railway Manager, E.Co. Railways, Khurda Road, Orissa State. ...Respondents**

**GENERAL NOTICE**

Please notice that the above named petitioner has filed above numbered S.O.P under Section 372 of Indian Succession Act, to grant succession certificate in her favour to receive death benefits pertaining to her deceased husband, payable by the Respondents and that the above petition is posted for hearing at **10-30 A.M.,** on **13-12-2017** before the above said court and if anyone has objection for granting relief to the petitioner and wish to contest the matter, you may do so either in person or by a duty instructed pleader and able to answer all material question relating to the petition.

Take notice that in the event if none of claim was raised on the aforesaid day before the court, the matter will be heard and determined by the Hon'ble court according to law.

**As per the orders of the Court**
**T.Ravi Kumar**
**B.S.Sekhar**
**Advocates**
**# 9-21-7, F-12, Krishna Kuteer Apts, CBM Compound, Visakhapatnam.**
**Cell : 9346424173**

# భారీ స్థాయిలో తెలికుల వనసమారాధన



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరంలో ఆత్మీయంగా సాగిన గాండ్ల తెనికుల వనసమారాధన కార్తీకమాసము సందర్భంగా ఆత్మీయ వాతావరణంలో సాగింది. గ్రామంలోని రత్నగిరి రిసార్ట్స్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి తుని మార్కెట్ యార్డ్ చైర్మన్ యనమల కృష్ణుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తెలికుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కోటిపల్లి ప్రసాద్,అధ్యక్షులు నెమాపు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అన్నవరం చుట్టుపక్కల 6 మండలాల నుంచి 5 వేలకు పైగా తెలిక కులస్తులు హాజరైయ్యారు. ప్రముఖ సినీ నటుడు బాలాజీ పాల్గొని సందడి చేసాడు. సాయంకాలం వరకూ సాగిన ఈ సమారాధనలో హాజరైన యువతీ,యువకులు ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత రాజబాబు, యనమల రాజేష్, తాండవ షుగర్స్ చైర్మన్ సుర్ల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపోలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ఆలోచన విరమించుకోవాలి - సిపిఎం




అనంతగిరి : రేషన్ డిపోలను రిలయన్స్, ఫ్యూచర్స్ వంటి కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ఆలోచన విరమించుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో అనంతగిరి డి ఆర్ డిపోలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె మొసియ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందాల్సిన నిత్యావసర సరుకుల సబ్సిడీ మొత్తాన్ని వెతి వేశారు ఇది కకూండ ఇప్పుడు ప్రైవేటు సంస్థలకు జిసిసి డిపోలను అప్పజెపలని చూస్తున్నారని అటువంటి ఆలోచన విరమించు కోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాగులు అప్పలరాజు పెంటయ్య గిరిజనులు పాల్గొన్నారు

# 8న నోట్ల రద్దు, జిఎస్‌టిపై నిరసన

యానాం : నల్లధనం వెలికితీత పేరిట బిజేపీ ప్రభుత్వం చేపట్టిన పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి విధానం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దానికి నిరసనగా ఈ నెల 8న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యానాంలో ఆందోళన నిర్వహిస్తు న్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు నేతృత్వంలో ఆయన ఇంటివద్ద నాయకులు సమావేశమై చర్చించారు. ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పటానికి నిర్వహిస్తున్న దేశవ్యాప్త ఆందోళనలో యానాం ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ సిరాజ్దీన్, ఎర్రా సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ జి. చంద్రరావు, మాజీ వైస్ చైర్మన్ పి. సూర్యప్రకాష్, బడుగు బలరాం, ఎం. సుబ్బారావు, దేవస్థాన కమిటీ చైర్మన్ కె. ఉమాశంకర్, వైస్ చైర్మన్ జి. శంకరరావు, పలువురు నాయకులు, తదితరుల పాల్గొన్నారు.

# ఆహ్లాదకరంగా ఆలమూరులో కార్తీక వన సమారాధన



ఆలమూరు : మండల కేంద్రం, ఆలమూరులో శ్రీ కృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం వారి ఆద్వర్యంలో నిర్వహించిన కార్తీక వన సమారాధన ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటపాటలు, విందు వినోదాలతో యువత కేరింతలు మధ్య ప్రముఖ కాపు నాయకుల సందర్శనతో ఆహ్లాదకరంగా జరిగింది.

స్థానిక పెనికేరు రోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం, కాపు నేతలు బండారు సత్యానందరావు, ఆకుల రామకృష్ణ, సలాది రామకృష్ణ బండారు శ్రీనివాసు, బండారు వెంకట సత్తిబాబులకు మండల కాపు సంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకరరావు ఘన స్వాగతం పలికారు. కాపు ఉద్యమనేత ముద్రగడ ముందుగా మెయిన్‌రోడ్డులో రంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కాపు యువనేతలు బైక్ ర్యాలీతో సమారాధన స్థలికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులను బి.సి.లలో చేరుస్తానని యిచ్చిన హామీని డిసెంబర్-6లోగా నెరవేర్చకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని, దీనికి కాపు నాయకులు, యువత సిద్దంగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. కాపు నేతలు హంగు, ఆర్భాటాలకు దూరంగా వుండాలని, అనవసర ఖర్చులు మానుకొని పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ అభ్యుదయ సంఘం అధ్యక్షులు చల్లా సత్య నారాయణ (నానాజీ), గౌరవ అధ్యక్షులు రామానుజుల శేషగిరిరావు, కార్యదర్శి ఎలుగు బంట్ల సాయి, కాపునాయకులు కొత్తూరి వీరన్న నాయుడు, నైనాల హరిశ్చంద్రప్రసాద్, చల్లా భూషణం, మెండు శ్రీనివాసు, సలాది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోరంగి అభయారణ్యంలో పర్యాటకుల సందడి

తాళ్లరేవు : జిల్లాలో ప్రధాన పర్యాటక కేంద్రమైన కోరంగి అభయారణ్యంలో సొల్లంగి పర్యాటక కేంద్రం కార్తికమాసం పర్వదినం కావడంతో జిల్లా నలుమూలలు నుండి కుటుంబ సమేతంగా పర్యాటకుల తాకిడితో సందడి నెలకొంది మడ అడువుల్లో వనభోజనాలు నిర్వహిస్తు పర్యాటకులు ఉత్సాహకంగా గడిపారు. చెక్కల వంతెనపై నడుస్తూ ఆటలు ఆడారు. వివిధ వనమూలికల వృక్షాలను బోట్ల షికార్లపై తిలకించారు. ప్రకృతి అందాలుగా మారిన మడ అడువులతోపాటు సముద్రంపై విహరించారు. ఈ కోరంగి అభయారణ్యాన్ని తిలకించేందుకు పర్యాటక శాఖ అధికారులు రాకపోకలకు వాహనాలను ఏర్పాటుచేస్తే పర్యాటకుల తాకిడి మరింతగా పెరుగుతుందని పర్యాటకులు ఆశాభావం వ్యక్తంచేశారు. రెస్టారెంట్ సౌకర్యం ఏర్పాటుచేస్తే రోజుంతా గడిపే అవకాశం ఉంటుందని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

భీమునిపట్నం : భీమునిపట్నం ప్రభుత్వము నూతనంగా అమలుచేస్తున్న కాంట్రీబుటర్ పెన్షన్ విధానాన్ని రద్దు చెయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయు సంఘాల సమాక్యా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విదానాన్ని అమలు చెయాలని వారు నినాధాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విధానాలు వల్ల రిటైర్ అయిన ఉద్యోగి ఉపాధ్యాయుడికి కనీస పెన్షన్ అందుతున్న గ్యారంటి లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖుఖీ, తదితర ఉపాధ్యాయు సంగాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ చైర్మన్ల నియమకాలు

యానాం : పుదుచ్చేరిలోని పలు కార్పొరేషన్లకు చైర్మన్లు, చైర్ పర్సన్‌లను నియమిస్తు ప్రధాన కార్యదర్శి మనోజ్ ఫరీదా ఉత్తర్వులు జారీ చేశారు. 7 అఫీషియల్ చైర్మన్లకు ఏడుగురు ఎమ్మెల్యేలకు చైర్మన్లకు సంబంధించి చట్టంలో వివిధాం నెలకొన్న విషయం తెలిసిందే ముఖ్య మంత్రి వి. నారాయణస్వామి మంత్రుల బృందం కేంద్రాన్ని ఆశ్రయించడంతో వారిని కొనసాగించేలా ఆదేశాలు రావడం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిఓ విడుదచేశారు. వారిలో ఎమ్మెల్యేలు ఆర్. శివ పిప్‌డిక్ చైర్మన్‌గాను, టి. జైమూర్తి స్టాండింగ్ అథార్టి చైర్మన్‌గాను, ఎంఎస్ ఆర్ బాలన్ పర్యాటకసంస్థ చైర్మన్, ఎ.గీతా పవర్ కార్పొరేషన్ చైర్మన్‌గా, ఇ. దీపక్‌టెన్ సంక్లీరెన్స్ బోర్డు చైర్మన్‌గాను, వి. విజయవేణి డిస్టలీర్స్ బోర్డు చైర్మన్, ఎ. ధనవేలు క్యాప్‌కో చైర్మన్‌గా నియమించారు. వారు పదవీబాధ్యతలు తీసుకున్నప్పటినుంచి సంవత్సరంపాటు చైర్మన్‌లుగా కొనసాగనున్నారు. పలువురు అధికారలను మరో ఏడు కార్పొ రేషన్లకు ఏడుగురు ఐఎఎస్ అధికారులను అఫీషియల్ చైర్మన్లగా నియమించారు.

## రత్నగిరిపై పోటెత్తిన జన సందోహం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో 3వ కార్తీక సోమవారం కావడంతో భక్తులు కిటకిటలాడుతున్నారు. సోమవారం తెల్లవారుజామున ఒంటి గంట నుండి వ్రతములు, దర్శనములు మొదలయ్యాయి. స్వామి వారికి జరిగిన సేవలలో భక్తులు పాల్గొన్నారు. దర్శనానంతరం భక్తులకు పులిహోర, దద్దోజనం వంటి ప్రసాదములు ఏర్పాటు చేశారు. కల్యాణం భక్తులకు మాత్రమే స్వామి వారి అన్న ప్రసాదాన్ని అందజేశారు.

## కార్యకర్తలు కలిసి పనిచేయ్యాలి - చినరాజప్ప

పెద్దాపురం : మండలంలోని మర్లావ గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చినరాజప్ప హాజరైనారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలతో వీధులలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యకర్తలు కలిసి పనిచేయాలని, సమన్వయం పాటించి పార్టీకి మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిసి గుడాల రమేష్, జడ్పటీస శివనాగరాజు, ఎఎంసి ముత్యాల వీరభద్రరావు, ఎతిశెట్టినాని, కందుల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## వంటసామగ్రి పంపిణీ

పెద్దాపురం : పెద్దాపురం పట్టణ నువ్వలపంట వీధికి చెందిన పద్మకు పెద్దాపురం సిపిఎం నాయకులు వంటసామగ్రి, ఇతర పాత్రలు అందించారు. గత నెలలో జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయురాలైనందున సహాయం అందించినట్లు నీలపాల సూరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కృష్ణ, మరిడయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో జొన్నాడ విద్యార్థుల ప్రతిభ

ఆలమూరు : పశ్చిమగోదావరి జిల్లా, చాగల్లులో నిర్వహించిన ఇండో నేపాల్ నేషనల్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జొన్నాడకు చెందిన వారియర్స్ మాంక్స్ విద్యార్థులు తన ప్రతిభను చాటి అవార్డులు సాధించారు. కుంగ్-పూ పోటీలలో "ఎ" విభాగంలో ఆనంద్ సందీప్ ప్రథమ బహుమతి, "బి" విభాగంలో సిహెచ్.రాజశివారెడ్డి తృతీయ బహుమతి, "డి" విభాగంలో డి.వి.ఎన్.రాజులు ద్వితీయ స్థానాలును సాధించారు. అలాగే స్పారింగ్ పోటీలలో "సి" విభాగంలో లంకే దేవామాధురి ప్రథమ, "డి" విభాగంలో వై.అచ్యుత్ కుమార్ ప్రథమ, అక్బర్ ద్వితీయ బహుమతులు సాధించినట్లు మాస్టార్ కె.సత్తిబాబు తెలిపారు. విజేతలైన విద్యార్థులకు గ్రాండ్ మాస్టార్ టి.అబ్బులు, ఫౌండర్ లంకే వెంకటరెడ్డి, జొన్నాడ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) తదితరులు అభినందించారు.

# భీమిలిలో సమస్యలపై కమీషనర్‌కు వినతి పత్రం



భీమునిపట్నం : భీమునిపట్నం డివిజన్ లో 14 వార్డు నుంచి 27 వార్డులలో వున్న సమస్యలు పై భీమిలి తెలుగుదేశం పార్టీ టౌన్ అద్యక్షులు గంటా.నూకరాజు, భీమిలి జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడుకి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ ఇదివరలో ఇంటింటికీ తెలుగుదేశంలో కార్యక్రమంలో ప్రజలు చెప్పిన సమస్యలు కాలువులు, కమ్యూనిటీ హాల్, బోరింగులు, రోడ్లు, స్మశాన వాటిక, మొదలగు సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తానని ఈ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.


ఈ కార్యక్రమంలో సెక్రటరీ గాడు సన్యాసినాయుడు, అప్పికొండ అప్పల నాయుడు, కనకల అప్పల నాయుడు, కె.ఎస్.ఆర్ కృష్ణారావు, జి.పోలిరాజు తదితరులు పాల్గొన్నారు .

## ప్రజా సంకల్ప పాదయాత్ర విజయవంతం కోరుతూ ఆరు కిలోమీటర్ల యాత్ర



భీమునిపట్నం : భీమునిపట్నం రాష్టంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి తలపెట్టిన ప్రజా సంకల్ప పాదాయాత్రకు మద్ధతుగా భీమిలి నియోజకవర్గం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు కిలోమీటర్ల పాద యాత్రకు విశేష స్పందన లభించింది. తగరపువలస వెంకటేశ్వర ఆలయం నుండి బయలుదేరి భీమిలి గ్రామదేవత నూకాలమ్మ ఆలయం వరుకు జరిగిన పాదయాత్రలో నాయుకులు పాల్గొన్నారు. వెంకటేశ్వర ఆలయం వద్ద భీమిలి టౌన్ పార్టీ అధ్యక్షులు అక్రమాని వెంకటరావు పార్టీ జండాను ఊపి పాదాయాత్రను ప్రారంబించారు. ఇందులో జిల్లా నాయుకుడు కె.శ్రీకాంత్ రాజు, పార్టి కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, పిల్లా రాజేష్, సుజాతరెడ్డి,జీరు సుజాత, వాసుపల్లి కొండబాబు, శ్రీనివాసరెడ్డి అల్లిపిల్లి.నరిశింగరావు, కదిరి ఎల్లాజి, గుడివాడ .అప్పలరాజు, ఉప్పాడ నాగేశ్వరరావులు పార్టీ పతాకాలు, చేతపట్టి యాత్రలో పాల్గొన్నారు. మార్గంలో అనేక ప్రాంతాలలో మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా అయన మాటలాడుతూ రాష్టంలో మూడు వేల కిలో మీటర్లు జగన్మోహనరెడ్డి యాత్ర విజయవంతం కావాలని ఈ యాత్ర చేపట్టామని అయన అన్నారు. భీమిలి నూకాలమ్మ ఆలయంలో నరసింహ స్వామి ఆలయ మెట్లపై కొబ్బరి కాయలు కొట్టి జగన్ యాత్ర విజయవంతం కావాలని నాయకులు ప్రార్ధించారు.

## ఉచిత హోమియోపతి వైద్య శిబిరంలో 100 మందికి పరీక్షలు, మందులు పంపిణీ



ఆలమూరు : మండల పరిధి పెదపళ్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఉచిత హోమియోపతి వైద్య శిబిరంలో 100 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్లు మానవతా హోమియోపతి ఆసుపత్రి వైద్యులు డా॥ టి. వీరాంజనేయులు, జి. సుబ్బరాజులు తెలిపారు. ఈ సందర్భంగా వారు విశాలాంధ్రతో మాట్లాడుతూ గత 2 సం॥లుగా ఈ గ్రామంలో మానవతా హోమియో ఆసుపత్రి ద్వారా ప్రతి నెలా మొదటి సోమవారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతినెలా 100 మంది తక్కువకాకుండా పలు వ్యాధులతో బాధపడుతున్న వారు వస్తున్నారని, వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, నెలరోజులకు సరిపడ ఉచితంగా మందులు అందుచేస్తున్నట్లు వారు వివరించారు. ఈ వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# కాపు సంఘాల నేతలకు సన్మానం



ఆలమూరు :- ఆలమూరులో జరిగిన కాపు కార్తీక వనసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడటంతో ఈ కార్యక్రమం అనంతరం కాపు నాయకులు అందరూ కలిసి మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు చేతుల మీదుగా ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం నాయకులుకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావుకి గ్రామ కాపు సంఘం నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి వీరన్ననాయుడు, ఆలమూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రామానుజుల శేషగిరిరావు, కాపు నాయకులు పురుషోత్తం వీర్రాజు, ఎలుగుబంట్ల సాయి, డి.పి.రావు, ఎలుగుబంట్ల వెంకన్న, సుందర బూరయ్య, చిన్నం హరినాధ్‌బాబు, చిన్నం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

# అన్నయ్యతో ఎప్పుడూ గొడవే

## నా భార్యకు జలస్: కార్తి



త్వరలో 'ఖాకీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న కార్తి ఇటీవల ఆర్కే ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన పర్సనల్ లైఫ్, ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. తెలుగు ప్రేక్షకులు తనను ఆదరించడం ఆనందంగా ఉందని, మా పక్కింట్లో నూతన ప్రసాద్ గారు ఉండేవారు. వారి ఇంటి నుండి ఎప్పుడూ తెలుగు పదాలు వినేవాడిని. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ సమయంలో కూడా ఎక్కువ తెలుగు వినేవాడిని, ఆ విధంగా తాను తెలుగు త్వరగా నేర్చుకున్నానని కార్తి తెలిపారు. అన్నయ్య సూర్యను తాను ఒక సినిమాల విషయంలో తప్ప మరే విషయంలోనూ ఫాలో కాలేదని, తమ ఇద్దరి అభిరుచులు వేరని, విభిన్నమైన క్యారెక్టర్లు అని కార్తి చెప్పుకొచ్చారు. చిన్నతనం నుండి ఇద్దరికీ ఏ విషయంలోనూ అసలు పడేది కాదని కార్తి తెలిపారు.

చిన్నప్పటి నుండి ఇద్దరి మధ్య ప్రతి విషయంలో గొడవ జరిగేది. ఇలాంటివి సాధారణంగా అన్నదమ్ముల మధ్య అందరి ఇంట్లోనూ జరిగేవే. అన్నయ్య నేను చెప్పింది చేయ్ అనేవాడు. నేను అసలు వినేవాన్ని కాదు. ఏదైనా షేర్ చేసుకునే విషయంలో కూడా అన్నయ్యకు నాకు మధ్య గొడవ జరిగేది అని కార్తి తెలిపారు.

చిన్నప్పుడు అన్నయ్య తనను చాలాసార్లు కొట్టాడనీ, ఎప్పుడూ అన్నయ్యదే పైచేయిగా ఉంటుందని ఆనాటి విషయాలను గుర్తుకు తెచ్చుకున్నాడు. నేను అమ్మనాన్న ఏది చెబితే అది చేసే వాడిని. అన్నయ్య అలా కాకుండా పూర్తిగా రివర్స్ చేసేవాడు అని కార్తి చెప్పారు.

11వ తరగతి తర్వాత అన్నయ్య కంటే నేను ఎక్కువ హైట్ పెరిగాను. అపుడు నాతో కలిసి అన్నయ్య కాలేజీలో తిరగడానికి ఇష్టపడేవాడు కాదు. నీకు నాకు 10 ఫీట్ దూరం ఉండాలని చెప్పేవాడు. అప్పటి నుండి అన్నయ్య నా విషయంలో కొంత తగ్గాడు.... అని కార్తి చెప్పుకొచ్చారు.

తనను కాలేజీ రోజుల్లో ఒక్క అమ్మాయి కూడా చూసేది కాదనీ, సినిమాలు హిట్ అయ్యాక మాత్రం 'నన్ను పెళ్లి చేసుకో.. నన్ను పెళ్లి చేసుకో' అంటూ చాలా ప్రపోజల్స్ వచ్చేవి. సినీ ఇండస్ట్రీ నుంచి మాత్రం తనకు ఎలాంటి ప్రపోజల్స్ రాలేదని కార్తి తెలిపారు.

కాలేజీలో చదివేపుడు మామతో ఒక ఛాలెంజ్ చేశాను. మంచి మార్కులు తెచ్చుకోవడంతో నాకు బైక్ కొనిచ్చారు. కానీ ఆ బైక్ నా కంటే అన్నయ్యే ఎక్కువ వాడే వాడు. అన్నయ్యకు తెలియకుండా కీ దాచేవాడిని. అయినా కీ ఎక్కడ ఉందో కనిపెట్టి బలవంతంగా నా బైక్ తీసుకుని వెళ్లేవాడు... అని కార్తి అప్పటి విషయాలను గుర్తు చేసున్నారు.

నేను పై చదువుల కోసం యూఎస్ఏ వెళ్లిన తర్వాత అన్నయ్య లేని లోటు తెలిసింది. ఆ తర్వాత ఇద్దరి మధ్య అనుబంధం మరింత బలపడింది. ఇప్పటికీ మేముంతా ఉమ్మడి కుటుంబంగానే ఉంటున్నాము. భార్య రంజనీ, వదిన జ్యోతిక మధ్య మధ్య మంచి అండర్‌స్టాండింగ్ ఉంటుంది. నా భార్యకు, వదినకు మధ్య ఏజ్ గ్యాప్ చాలా ఉంటుంది. మా బ్రదర్స్ కంటే వారే ఎక్కువ క్లోజ్ గా ఉంటారు అని కార్తి తెలిపారు.

అన్నయ్య సినిమాల్లో ఈ స్థాయికి రావడానికి చాలా కష్టపడ్డాడు. ఆయనంటే నాకు ఎంతో రెస్పెక్ట్. సినిమాల విషయంలో అన్నయ్య దారిలో నడిచాను. ఆయన్ను చూసి చాలా నేర్చుకున్నాను అని కార్తి తెలిపారు.

తమన్నాతో ఎఫైర్ అంటూ వచ్చిన వార్తల్లో అసలు నిజం లేదని కార్తి తెలిపారు. ఆ వార్తను తాను ఓ మ్యాగజైన్‌లో చదివాననీ,... టీవీలు, పేపర్లు, వెబ్‌సైట్లు నడవాలంటే అలాంటి స్పైసీ వార్తలు కావాల్సిందే కదా అని కార్తి తనదైన రీతిలో సమాధానం ఇచ్చారు.

## సైకిక్ డిసీజ్ వల్లనే

టాలీవుడ్‌లో తనకంటూ ఒక స్టార్ స్టేటస్ మొదటి సినిమాతోనే తెచ్చుకున్న గోవా బ్యూటీ ఇలియానా తన కాన్ ఫిడెన్స్ లెవెల్ ని మొదటినుంచీ అస్సలు తగ్గనివ్వలేదు.

ఇక్కడ మంచి ఫాలోయింగ్ నీ పెద్ద ఆఫర్లనీ వదులుకొని బాలీవుడ్ వైపు అడుగులేసింది అయితే అక్కడ తనకి రెడ్ కార్పెట్ ఏమీ వెయ్యలేదు బర్ఫీ, రుస్తుం లాంటి బ్లాక్ బస్టర్ల తర్వాత కూడా ఇలియానాకి కోరుకున్న స్థాయిలో ఆఫర్లు రాకపోయినా మరీ వరస్ట్ అనుకునే పరిస్థితైతే రాలేదు గానీ ఆమెకు ఉండాల్సినంత గుర్తింపు రావటం కాస్త ఆలస్యం అయ్యింది. అయితే ఇన్ని సమస్యలని ఎదుర్కోవటం లోనూ తన మానసిక స్థైర్యాన్ని కోల్పోని ఇలియానా ఒక దశలో మాత్రం విపరీతమైన డిప్రెషన్ లో పడిపోయిందట.








# చెలరేగిన ఇళయరాజా..

మ్యూజిక్ మ్యాస్ట్రో, లయరాజ ఇళయరాజా సంగీత విభావరిలో సినీ, సంగీత అభిమానులు ఆనందంలో మునిగి తేలారు. హంగేరి బృందం పాల్గొన్న ఈ కార్యక్రమం సుమారు నాలుగు గంటలపాటు చాలా ఆసక్తికరంగా సాగింది. 80, 90 దశకాలలో సంగీత ప్రియులను ఉర్రూతలూగించిన పాటలను ఇళయరాజా ప్రజెంట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గాయకులు మనో, చిత్ర, యువ గాయకుడు కార్తీక్, ఇతర గాయనీ గాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి దంపతులు, మోహన్‌బాబు, డీ సురేష్ బాబు, మంచు లక్ష్మీ, తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి ఇంకా సినీ పరిశ్రమకు చెందిన పలువురు నటీనటులు హాజరయ్యారు. అన్వేషణ, మరణ, కూలీ నంబర్ 1, బొబ్బిలిరాజా, జగదేకవీరుడు అతిలోక సుందరి, మహర్షి, పదహారేళ్ల వయసు ఇతర చిత్రాల్లోని ఆణిముత్యాల్లాంటి పాటలతో ఈ సంగీత విభావరిని ఇళయరాజా రక్తికట్టించారు. మ్యూజిక్ కన్సర్ట్‌లో ఆయా పాటలను సమకూర్చే సమయంలో జరిగిన చోటుచేసుకొన్న తెర వెనుక విషయాలను మధ్య మధ్యలో వినిపించారు.

పాటలకు వన్స్ మోర్ అని అభిమానులు గోల చేయగా.. మళ్లీ మళ్లీ పాడటానికి మేము సిద్ధమే కానీ.. వన్స్ మోర్ అంటే పాటను సరిగా ఆలపించలేదని అర్థం చేసుకొంటాను అని ఇళయరాజా అనగానే అందరూ నిశ్శబ్దంగా ఉండిపోయారు.





# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది

## ఎన్నికల హామీలను అమలుచేయడంలో తెదేపా పూర్తిగా విఫలం

## రాష్ట్ర వైకాపా కార్యదర్శి తిప్పల గురుమూర్తి రెడ్డి



గాజువాక: రాష్ట్రంలో తెదేపా రాక్షస పాలన కొనసాగిస్తోందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో తెదేపా పూర్తిగా విఫలమయ్యిందని రాష్ట్ర వైయస్ఆర్‌సిపి కార్యదర్శి తిప్పల గురుమూర్తిరెడ్డి అన్నారు. సోమవారం వైయస్ జగన్ ప్రజాసంకల్పయాత్రలో పాల్గొన్న సందర్భంగా పెదగంట్యాడ జం.లో మాజీ ముఖ్య మంత్రి దివంగత నేత వైయస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్ తలపెట్టిన ప్రజాసంకల్పయాత్ర విజయవంతం కావాలని కోరుతూ పాద యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైయస్ఆర్‌సిపి కార్యదర్శి తిప్పల గురుమూర్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గడిచిన మూడున్నరేళ్ళుగా తెదేపా ఎటువంటి అభివృద్ధి సంక్షేమం చేయలేదని, రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాలను ప్రచారాలకే తప్ప ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని, తెదేపా నాయకుల జేబులునింపుకోవడానికే తప్ప ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని మండిపడ్డారు. తెదేపా చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలిసేవిధంగా వైకాపా కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్డపూడి పరదేశి, బసాసాధురెడ్డి, వెంపాడఅప్పారావు, కొయ్యభారతి, రాజానవెంకట్రావు, గొందేశి మహేష్‌రెడ్డి, డి.విరమణరెడ్డి, కాకినాడ పెంటారావు, మార్డుపూడి రాములు, తోకాడ అప్పారావు, ధర్మాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కార్తీక వనభోజనాలు



పిట్టగెడ్డ శివాలయం వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు

మాడుగుల : మండలంలోని ఎం.కోడూరు గ్రామంల శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి జంపెన గుప్త లింగేశ్వర స్వామి, వమ్మలి ముఖలింగేశ్వర స్వామి, పిట్టగెడ్డ శ్రీ బీమలింగేశ్వర స్వామి దేవాలయాల వద్ద భారీగా కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ వన భోజనాలకు వేలాది ప్రజలు తరలి వచ్చారు. మూడవ కార్తీక సోమవారం కావడంతో ఉదయం మూడు గంటల నుండే శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈసందర్భంగా భక్తులు ఘంటస్థంభం వద్ద, వినాయకుడు, సుబ్రమణ్యస్వామి విగ్రహాల వద్ద, జమ్మి, వేప చెట్లు వద్ద దీపాలను వెలిగించి, పరమేశ్వరుని ప్రతిరూపమైన శివ లింగాలకు ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలు, రుద్రాభిషేకాలను నిర్వహించారు. ఎం.కోడూరు శివాలయం వద్ద సమరతసేవా పౌండేషన్ అద్వర్యాంలో మహభారత ఇతిహసాలపై తవ్వా సన్యాసిశెట్టి ప్రవచానాలు, భజన కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు అప్పాభాస్కరావు, మజ్జిరామారావు, చింతల మూర్తి , పండాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.




ఎం.కోడూరు శివాలయం వద్ద వనభోజనాలు

## భారతీయ జనతాపార్టీ నగర పదాధికారుల సమావేశం



విశాఖపట్నం: భారతీయ జనతా పార్టీ నగర పదాధికారుల సమావేశం సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు వీ నాగేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భగా నగర అధ్యక్షులు వీ నాగేంద్ర మాట్లాడుతు పెద్ద నోట్లు రూ 1000 ,500 రద్దు చేసిన తేదీ నవంబర్ 8 భారతీయ జనతా పార్టీ ఆంటీ బ్లాక్‌మనీ డేగా నిర్ణయించి, వివిధ కార్యక్రమాలు చేయాలనీ పిలుపునిచ్చిందని, అందులో భాగంగా విశాఖ నగరంలో నవంబర్ 8 వ తేదీన ఎంపీ కార్యలాయం లో సెమినార్ నిర్వహిస్తున్నాం అని తెలిపారు. 2016 నవంబర్ 08 వ తేదీన నోట్ల రద్దు చేయడం వల్ల బ్యాంకులకు బ్లాక్ మనీ కూడా కోట్లల్లో డిపాజిట్ రూపంలో రావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అనేక డొల్ల కంపెనీలు గుర్తించడం జరిగిందని తెలియ చేశారు. ఈ నెల 9 వ తేదీన నవ భారత యువ చైతన్య మహా సభ పెద్ద ఎత్తున యువకులతో సుబ్బలక్ష్మి కల్యాణ మండపంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియచేసారు. కేంద్ర ప్రభుత్వం యువకులకు స్కిల్ డెవలప్మెంట్ మరియు మేక్ ఇన్ ఇండియా ద్వారా ఉపాధి కలిపిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, ప్రకాష్ రెడ్డి నరేంద్ర ప్రకాష్, దుర్గ రాజు, కేశవ కాంత్, అప్పలకొండ యాదవ్, దీపిక, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పర్యటనలో భాగంగా కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా వరంగల్‌లో వెయ్యస్తంభాల ఆలయంలో విశేష పూజలు నిర్వహించిన విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి

# ‘భగవద్గీత’ను వక్రీకరిస్తున్న మోదీ



సిమ్లా: హిందువుల పవిత్ర గ్రంథమైన ‘భగవద్గీత’కు మోదీ సొంత భాష్యం చెబుతున్నారని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. ఇతరుల కష్టాన్ని తాము తినాలన్నదే మోదీ అభిమతమని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని పొంటా సాహిబ్‌లో సోమవారం నాడు జరిగిన ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. ’ మీ పని మీరు చేయండి... ప్రతిఫలాన్ని ఆశించవద్దని గీత చెబుతోంది. అయితే మోదీ భాష్యం మరోలా ఉంది. పని చేయకపోయినా ఫర్వాలేదు... ఇతరుల కష్టాన్ని మనం తిందా అనే రీతిలో మోదీ సొంత భాష్యం చెబుతున్నారు’ అని రాహుల్ వ్యంగ్యోక్తులు సంధించారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఓటమిని అంగీకరించిందని, సమీప భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని ప్రధాని ఆదివారంనాడు ఎన్నికల ప్రసంగంలో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ తాజా వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కష్టపడకుండానే ప్రతిఫలం ఆశించేరకమని అర్థమొచ్చే రీతిలో మోదీపై ఎదురుదాడి చేశారు. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న కడగండ్లు, దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిన వైనాన్ని రాహుల్ తన ప్రసంగాల్లో ఎండగడుతున్నారు.

# ధోనీ.. టీ20లను కుర్రాళ్లకు వదిలేయ్



రాజ్‌కోట్: మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని టీ20లను ఇక కుర్రాళ్లకు వదిలేస్తే మంచిదని మాజీ బ్యాట్స్‌మన్ వీవీఎస్ లక్ష్మణ్ అన్నాడు. రెండో టీ20లో ధోని బ్యాటు ఝుళిపించ లేకపోయిన నేపథ్యం లో అతడు ఈ వ్యాఖ్యలు చేశాడు.లక్ష్యఛేదనలో కోహ్లి స్ట్రైక్‌రేట్ 160కాగా..

ధోనీది 80 మాత్రమే. అంత భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు ఈ స్ట్రైక్‌రేట్ ఏమాత్రం సరిపోదు. టీ20ల్లో ధోని ఇక కుర్రాళ్లకు దారివ్వాలన్నది నా ఉద్దేశం. ఐతే అతడు వన్డే జట్టులో అంతర్భాగం అని రెండో టీ20 అనంతరం లక్ష్మణ్ అన్నాడు. టీ20ల్లో భారత్.. ధోనీకి ప్రత్యామ్నాయాన్ని చూడాలని మరో మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్ అభిప్రాయపడ్డాడు.

# డ్రెయిన్ క్లియరెన్స్ చేయండి

## 16వ వార్డులో జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జీవీఎంసీ రెండో జోన్ 16వ వార్డుకు చెందిన బాలాజీనగర్‌లో డ్రెయిన్ క్లియరెన్స్, డెబ్రిస్ తరలింపు చేయాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం బాలాజీనగర్‌లో కాలువలు పూడుకుపోయి వుండడం, స్మార్ట్ వాటర్ డ్రెయిన్స్ లేకపోవడాన్ని గమనించి సత్వరం పూడుకుపోయిన కాల్వలను తెరవాలని, డ్రెయిన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మురుగునీరు ప్రవహించక పోతే దోమల వ్యాప్తికి దోహదపడి అనారోగ్యాలకు దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రోడ్లపై డెబ్రిస్, బిల్డింగ్ మెటీరియల్, ఇసుక, పిక్క పోగులు పడివుండడంతో అసంతృప్తి వ్యక్తం చేసారు. సంబంధిత వ్యక్తులపై జరిమానా వేసి, తక్షణం వాటిని తరలించాలని ఆదేశించారు. అదే విధంగా భవనాల నిర్మాణ ప్లానులు ప్రదర్శించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసారు. భవన నిర్మాణాలు ప్లాన్ ప్రకారం నిర్వహిస్తున్నదీ లేనిదీ పరిశీలించి నివేదిక అందజేయాలని, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మిస్తే జరిమానా వేయాలని పేర్కొన్నారు. అందరు వ్యాపారులు డస్ట్‌బిన్లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఫుట్‌పాత్‌లను ఖరాబు చేస్తున్న హోటల్స్, వెండర్స్‌కు జరిమానా విధించాలని పేర్కొన్నారు. పర్యటనలో ఇ.ఇ గణేష్‌కుమార్, ఏ.ఇ. శ్రీనివాస్, ఏసీపీ సత్యనారాయణ, ఏఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీతులసి, ఎస్ఈలు బంగార్రాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రజలకు జవాబుదారీ కావాలి



చెన్నై : ఎప్పుడూ రాజకీయాలేనా.. ఇండియా అంటే రాజకీయ నాయకులే కాదు.. ఇంకా చాలా ఉంది.. ఈ దేశంలో 125 కోట్ల మంది ప్రజలు ఉన్నారు.. మీడియా మిగతా అంశాలపైనా దృష్టి సారించాలి.. ఇదీ ప్రధాని నరేంద్ర మోదీ మీడియాకు ఇచ్చిన సందేశం. ఇవాళ చెన్నైలో జరిగిన డైలీ తంతి పత్రిక 75వ వార్షికోత్సవంలో పాల్గొనడానికి వచ్చిన మోదీ బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం, న్యాయవ్యవస్థలాగే మీడియాకు కూడా ప్రజలకు జవాబుదారీగా మెలగాల్సిన అవసరం ఉందని మోదీ అన్నారు. శాంతి ద్వారా తప్ప బల ప్రయోగం ద్వారా సంస్కరణలను తీసుకురాకుండా చేయడంలో మీడియాదే ప్రధాన పాత్ర అని ఈ సందర్భంగా ప్రధాని చెప్పారు. ప్రస్తుతం మీడియా అంతా రాజకీయాల చుట్టే తిరుగుతున్నది. ఇండియా అంటే రాజకీయ నేతలే కాదు. దాని కంటే చాలా పెద్దది. 125 కోట్ల ప్రజలు ఉన్నారు అని మోదీ తెలిపారు. మీడియా మిగతా అంశాలపై దృష్టిపెడితే తాను చాలా సంతోషిస్తానని అన్నారు.

## రక్షణ మంత్రి నిర్మల పర్యటనపై

# చైనా అభ్యంతరం



బీజింగ్: చైనా మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. భారత రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తొలిసారి అరుణాచల్ ప్రదేశ్‌లో జరిపిన పర్యటనపై చైనా సోమవారం నాడు అభ్యంతరం వ్యక్తం చేసింది. ‘వివాదా స్పద ప్రాంతం’లో ఆమె పర్యటన వల్ల ఆ ప్రాంతంలో శాంతి, సుస్థిరతకు అనను కూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొంది. చైనాతో సరిహద్దు ఉన్న అరుణాచల్ ప్రదేశ్ శివార్లలోని అంజా జిల్లాలోని ఫార్వార్డ్ ఆర్మీ పోస్టులను సీతారామన్ ఆదివారంనాడు సందర్శించారు. అక్కడి ఆర్మీ సన్నద్ధతను సమీక్షించారు.

దీనిపై చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి హ్యా చున్యింగ్ మీడియాతో మాట్లాడుతూ, చైనా-ఇండియా సరిహద్దులోని తూర్పు సెక్షన్ విషయంలో వివాదం ఉన్న విషయం అందరికీ తెలిసిందేనని, వివాదాస్పద ప్రాంతంలో ఇండియా వైపు నుంచి పర్యటనలు జరిపితే ఆ ప్రాంతంలో శాంతి, సుస్థిరతకు అననకూల వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. వివాదాస్పద ప్రాంతం విషయంలో చైనాతో అర్థవంతమైన చర్చల ద్వారా సానుకూల వాతావరణానికి భారత్ కృషి చేస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. సౌత్ టిబెట్‌లో అరుణాచల్ ప్రదేశ్ భాగమని వాదిస్తున్న చైనా ఆ ప్రాంతంలో భారత ఉన్నతాధికారులు పర్యటించినప్పుడల్లా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వస్తోంది.

ఇండియా, చైనా మధ్య 3.488 కిలోమీటర్ల మేర వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) ఉంది. వివాద పరిష్కారానికి ఇరుదేశాలకు చెందిన ప్రత్యేక ప్రతినిధులు ఇంతవరకూ 19 రౌండ్లు చర్చలు జరిపారు. కాగా, నిర్మలా సీతారామన్ సిక్కింలోని ఇండియా-చైనా సరిహద్దుల్లోని నాథూ లా ప్రాంతాన్ని గత నెలలో పర్యటించారు. సరిహద్దు కంచె దగ్గర పహారా కాస్తున్న చైనా సైనికులను కూడా పలకరించారు.

# మంచు విపరీతంగా కురిసే వేళలో...



ఇలా అక్టోబరు ముగిసిందో లేదో దేశంలో చలిపులి తన పంజా విసిరింది. ఇక విదేశాల విషయానికొస్తే చలికాలం అక్కడివారికి నరకాన్ని చూపిస్తుంది. నదులు, వాగులు, వంకలు అన్నీ గడ్డకట్టుకుపోతాయి. సోషల్‌సైట్‌లలో ఇటువంటి మంచు వాతావరణానికి సంబంధించిన ఫొటోలు విరివిగా దర్శనమిస్తాయి. వాతావరణ నిపుణులు చెప్పినదాని ప్రకారం ఈసారి చలి గతంలో కంటే మరింతగా పెరగనుంది. డిసెంబరు నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ చలితో గడ్డకట్టుకుపోయే రోజులు రానున్నాయని వారు హెచ్చరిస్తున్నారు. తాజాగా విదేశాల్లో చలికాలానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వాటిలో ఒక ఫొటో ఎంతో ఫన్నీగా కనిపిస్తుంది. అయినప్పటికీ ఇది అక్కడి చలివాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## ఐశ్వర్య సినిమా సెట్‌లో ప్రమాదం

ముంబయి: బాలీవుడ్ స్టార్స్ ఐశ్వర్యరాయ్, అనిల్‌కపూర్, రాజ్‌కుమార్ రావు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ఫ్యాన్నీ ఖాన్. ఈ చిత్రం షుటింగ్ ప్రస్తుతం ముంబయిలోని ఫ్లోరా ఫౌంటైన్ ప్రాంతంలో జరుగుతోంది. కాగా ఆదివారం సినిమా సెట్‌లో ప్రమాదం జరిగింది. ఓ ద్విచక్ర వాహనం సెట్‌లోకి దూసుకొచ్చింది.

# కలెక్టర్ల సమ్మతితోనే సిఎస్ఆర్ నిధులు వెచ్చించాలి



విశాఖపట్నంః జిల్లా కలెక్టర్ల సమ్మతితోనే సిఎస్ఆర్ నిధులు వెచ్చించాలని రాజ్యసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ టి. సుబ్బరామిరెడ్డి ప్రభుత్వ, ప్రైవేటు రంగ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ చేసిన విజ్ఞప్తికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ పనుల్లో డూప్లికేషన్, దుబారా వ్యయాన్ని నియంత్రించేందుకు, ప్రాధన్యతా క్రమంలో సిఎస్ఆర్ నిధులు వెచ్చించేందుకు కేంద్రీకృత వ్యవస్థ ద్వారా నిధులు వెచ్చిస్తే సమాజానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సరైన విధానమని, ఇకపై జిల్లా కలెక్టర్ల సమ్మితితోనే సిఎస్ఆర్ నిధులు వెచ్చించాలని కంపెనీల ప్రతినిధులకు, అధికారులకు ఆయన ఆదేశించారు. సోమవారం స్థానిక నోవోటెల్ హెూటల్‌లో రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎల్‌వి సుబ్రహ్మణ్యం, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌తో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలఅధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ కంపెనీల ప్రతినిధులు, బ్యాంకర్లతో ఈ కమిటీ సమావేశమై కేంద్ర చట్టాల అమలు తీరును సమీక్షించింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, సమాజ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం పలు చట్టాలు, నియమ, నిబంధనలు రూపొందించి జారీ చేస్తున్నదని, వాటిని పటిష్టంగా అమలు పర్చాల్సిన బాధ్యత క్షేత్రాధికారులపై ఉందని ఆయన అన్నారు. నగరంలోని పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రీన్ విశాఖ ప్రాజెక్టును శతశాతం సాధించాలని ఆదేశించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు జారీ చేసిన గైడ్ లైన్స్‌ను అమలుపర్చాలని జివిఎంసి కమిషనర్‌ను, ప్రభుత్వ, ప్రైవేటు రంగ కంపెనీల ప్రతినిధులను ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎల్‌వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు, ఇ-వ్యర్థాల, ఘన వ్యర్థాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యనిస్తోందని అందుకు అందరూ సహకరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులను కలెక్టర్ ప్రమేయంతో వెచ్చిస్తే నిధుల దుర్వినియోగం అరికట్టవచ్చునన్నారు. కమిటీ సభ్యులు నెక్కంటి భాస్కరరావు, శంకర్‌భాయ్, బిస్వజిత్, రాష్ట్ర కాలుష్య నియంత్రణా మండలి అధికారి అనంతరామన్, సబ్యులు ప్రసాద్, జివిఎంసి కమిషనర్ ఎం. హరినారాయణన్ తదితరులతో పాటు పోలీసు, విజిలెన్స్, ఆర్‌బిఐ, పోర్టులు, ఆయిల్ కంపెనీలు, బ్యాంకుల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# డామ్రే తుఫాను దాటికి 49 మంది మృతి



న్యూఢిల్లీ : వియత్నాం, మలేషియాలో డామ్రే తుఫాను బీభత్సం సృష్టిస్తోంది. గత 16 ఏళ్లలో సంభవించిన అత్యంత బలమైన తుఫాన్ బారినపడి ఇప్పటికే 49 మంది మరణించారు. కుండపోత వానలు, పెను గాలులతో విరుచుకుపడుతున్న డామ్రే ధాటికి వందలాది మంది గల్లంతయ్యారు. గంటకు 130 కి.మీ. వేగంతో వీస్తున్న గాలులు పెను విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. వియత్నాంలో భారీ ఆస్తి నష్టం సంభవించింది. 50 వేలకు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. ముంచెత్తుతున్న వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసియా, పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సుకు ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధమవుతున్న వేళ భారీ ప్రకృతి విపత్తు సంభవించడంతో వియత్నాం ప్రభుత్వం అప్రమత్త మైంది.

వివిధ దేశాధినేతలు అక్కడికి చేరుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టింది. డామ్రే బీభత్సానికి మలేషియాలోనూ 10 మంది వరకు మృతి చెందారు. 15 గంటలపాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి కొన్నిప్రాంతాల్లో 14 అడుగుల వరకు నీరు నిలిచింది. లోతట్టు ప్రాంతాల్లోని 5 వేల మందికిపైగా ప్రజలను మలేషియా ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలించింది.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com